ఉ. [illegible] వేమఋసల్పఁగ; బాసవాల్గొరల్
గ్రాలఁగ [illegible] మద్దుగఁ బల్కుచునుండఁ; బల్కుఁబ్రో
[illegible] జ్ఞానములారయుచుండెడు వేల్పుపెద్దమ
న్నేలఁ [illegible] కోకిలని వృత్తమిక్కుటమైనమక్కువన్.

సీ. కన్ను [illegible] క్రొమ్ముడిదిగజాతిచిన్నా తిమూఁపునఁజిందులాడ
[illegible] చిక్కుచెమరుచిత్తడిబొట్లుగ్రమ్మిమిక్కుటముగాఁ జెమ్మగిల్లఁ
[illegible] చిఱుతతేఁటులబారు చొక్కంపుఁబాటపసుతుఁ నొసఁగ
[illegible] క్రొన్నెత్తాఁకుడుచేతఁ జెంగల్వక్రొంబూవురంగులీనఁ
[illegible] చెక్కిక [illegible] యుండ, గొప్పతెలివమ్మిగద్దెపైఁ గొలువుసలుపు
[illegible] నిలిచితేనె, లోలుకుపలుకులనెసఁగూర్చియోముగాత.

ఉ. [illegible] మైకబత్తిమదినెక్కొనగ్రమొక్కులొనర్తునాదుబల్
[illegible] జేయు [illegible]; నేనుఁగుమోముసామికిన్;
[illegible] ప్రేములుకూరిమి మెక్కుడు మేటిజియ్యకున్;
[illegible] చూలి [illegible] యనుంగుకుఱ్ఱకున్.

సీ. తెలి [illegible] కౌతుకలుడీమసంజేసఁగలిగించెమేతాలుపుల నెవండు
[illegible] మేటిపిటికిసాటిగావీడుఁగావించినప్రోడయెవఁడు
[illegible] వేల్పుగాఁగద్దెనిలిపిన జోగియెవఁడు
[illegible] చిన్నికుఱ్ఱతోడఁ గంటూనినకడిందిదంటయెవ్వఁ
[illegible] వేలుపుఁటుంపగత్తెఁ, దికమకపడంగసీసుఁదట్టె నెవ్వఁ
[illegible] సామియైనరాచ, పాఱునకుఁగేలుమోడ్చెదబత్తిమిగుల.

గీ. [illegible] కొలపుఁబాల, వెల్లికినినిండు నెలయయి వెలయువాని
[illegible] యెసఁగువాని, వ్యాసమూర్తులబత్తినివ్వటిలమదిని.

సీ. [illegible] దెగటార్చిబతికెఁగుచేలునిపగిదినెవఁడు
[illegible] పెట్టెటికినిండుచందురుమాడ్కి నెగడెనెవఁడు
[illegible] కాలంతనిక్కంబువిడువకమనుగడఁగడపె నెవఁడు
[illegible] లుబొమ్మలపోల్కి జగమనియన్నింటిఁదెగడెనెవఁడు
[illegible] మిగులఁ, బున్నియపుఁబట్టులనెప్రొద్దుపుచ్చెనెవ్వఁ
[illegible] నెవండఁ, [illegible] మొక్కెదనెలమిమీఱ. 10

సీ. తలఁపనారఁజోతిపక్క నేయమ్మకునెనరైన చెలులబ్బరీలుపునను
నేలనేడియదక్కఁ జాలిమి నేపూవుబోఁడికిఁ గొమ్మలుపురుడుగారు
వలమురితాలుపుచెలిపక్కఁ గలిమి నేకలికికిసరిగారుగరితలెల్లఁ
దిగకంటిచెలిపక్క దిట్టతనాన నేయింతికివాఁగంటులీడుగారు
బంతితేరులదొరపట్టి పడఁతిపక్క, గొడవగములకు సైరించుగొనమునందు
సాటిగారే నెలంతకుబోఁటులెల్ల, నట్టినను గన్నతల్లి వేంకమఁదలంతు. 11

క. తొలుతంజేజేబాసను, వెలయించియసంబుగన్న విన్నాణులకున్
గలుఁగుంబుట్టుగుదొరకుం, బులుపుట్టుగుతబిసి కెలమిన్ మ్రొక్కులొనర్తున్. 12

గీ. మున్ను నన్నయఁ గొండాడి మోడ్తుఁ గేలు, సోమయాజికి నాచనసోమునకును
జొక్కమగు తెల్గునకుఁ ద్రోవచూపిమిగుల, గొప్పఁగాంచినకబ్బంపుఁ గూర్పరులకు. 13

గీ. కాళిదాసంతసుగుడికిఁ గలవుతప్పు, లనఁగనాబోటికొదవుటయబ్బురంబె
కాంచి నెరసులఁ బరియాచకంబుమాని, దిద్దిమిము వేఁడుకొనుచుందుఁ బెద్దలార! 14

వ. ఇట్లెల్లవేలుపులకు నుల్లంబున మొల్లంబగుబత్తి వెల్లివిరియం గైవారంబులు గావించి, కొలపుసాములం దెలిసి, యొజ్జలహజ్జదోయికి జోహారువులొనర్చి, తలిదండ్రులకెరఁగి, పేరుమోసినకబ్బంపుఁ గూరుపరుల వేలువేలఁ బేరుకొని. యీలువుగలవాలుగంటులలో మేలుబంతియనం గ్రాలు నెకప్రోయాలి పెండిలికత నచ్చతెనుఁగున నుడువం గడఁగు నదనున. 15

సీ, మొలను బెబ్బులితోలు తలను వేలుపుజాలు కొమరారు బలు వెండికొండ ప్రోలు
పాపరా మెడనూలు పని త్రిప్పుతోలిచూలు చిన్నజింక చేఁ జెలఁగు కేలు
గెలుపునుగొనఁజాలు గిత్తవారువపుడాలు వలకేలముమ్మొనల్వాఁడి వాలు
చందమామను బోలు చక్కని మైడాలు కోరి మేనసగపాలు గొనినయాలు
గలుగు నెఱవేల్పు గాటంపుఁ గనికరమున, నాదుపొత్తంబు తనకప్పనంబొనర్ప
మదియొదవఁ జేసెఁ బెఱపులుమాని సిగమి, "నయ్య! మీపున్నె" మని చేరియదుగకుండ

షష్ఠ్యంతములు.

క. మిక్కుటమగు నక్కటికము, నెక్కొనన బ్బాసవాలు నిసుఁగునకుసుబుల్
గ్రక్కున నొసంగిజమునిం, జక్కాడియసంబుగన్న జగములదొరకున్. 17

క. ఎనలేనిబత్తి వెలయఁగఁ, గనుదమ్ముల,బూజసేయ గాటపు నెయ్యం
బునఁ జుట్టువాలు సిరిచెలి, చెనిమిటికినొసంగినట్టి పెనువేల్పునకున్. 18

క. చిఱుతొండఁడుతనయునఁగుక్కౌ, మఱుతలఁదెగఁదునిమిబత్తిమదినివ్వటిలన్
వరగంగూరగనిడఁగని, కరమపరఁగబొట్టెనుసఁగికాచినదొరకున్. 19

క. తిరుకొటికలరాకాసులఁ, దెగటార్చిచిటికలోనఁదెఱగంటిగమిన్
వగఁదేలిచికాపాడిన, జగజెట్టికిఁగొండవీటిజంగంబునకున్. 20

క. పిన్నద్రిమ్మరికూటువఁదాఁ, బెనుమేటినటంచుఁబొంగువేలుపుపెద్దన్
గనలుచఁగనఁగొనితలఁదుని, మిఁజియ్యకుబత్తులకునుమేలిడుదొరకున్. 21

వ. ముమ్మరమ్మగుబత్తి నెమ్మదినెక్కొనఁ బెక్కులు మ్రొక్కులొనరించి యయ్యక్కటిక పుంగవియగు ముక్కంటికప్పనంబుగ, నతనికనికరంబుపెంపున నాయొనర్పం బూనిన కళావతిపెండిలికత తెఱంగెట్టిదనిన. 22

సీ. మేడలమఁగజాలమెగపురాయనిగాంచి వెలిగొడుబీతుచే వెనుకకొదుగఁ
జిల్వచెల్వలగస్తఁజేరితానములాడు వీటిబోటులతోడ వియ్యమందఁ
దెలిచానకల్మితొయ్యలియు నేస్తముగూడి మాటికినింటింట మసలుచుండఁ
బూఁదేనెకాలువల్ పొలములజాల్వాఱిముక్కారుపంటలఁబొదలఁజేయఁ
జిగురుకొమ్మైనఁజేఁగనుజెందిపాదల, మిక్కుటపుఁజక్కఁదనములకిక్కయగుచుఁ
బొలుపుతెచ్చుచుగుజరాతిపుడమికెల్ల, వెలయుసౌరాష్ట్రమనఁగనువీడొకండు. 23

గీ. కోటకొమ్మలఁజెక్కినగొప్పగొప్ప, మానికంబులజిగులచేమాపులెట్టి
యిరులుగ్రమ్మినదివియలసరకుగొనక, వీటఁజెరలాడుదురులెంకగూటువాగిని, 24

గీ. ప్రోలిమేడలయొప్పును; బోడవుచెలుల, చక్కఁదనమునుగనికలచందమెల్ల
నుడువఁదొరఁకొన్ననెకవేయినోళ్ళుగలుగు, పాపఱేఁడునువాదడఁబడకయున్నె.

చ. తనసరిజేసికంటియును; దామరకంటియుఁబూజలందుటన్
దనకుఁగొఱంతయౌట నెవఁదామరచూలికడిందికొందలం
బునుబడినేలవేలుపులపొల్పునుదాలిచియెల్లవారిచే
ననయముఁబూజఁగాంచెననచ్చటిపాఱులువొల్తురెంతయున్. 26

చ. చెడుగుగయాళికక్కసులఁ జెందుచునుండుటఁదొంటిబాములన్
బుడమినిరాచభోగములఁబొందుటకుందటిలేక వెన్నుఁడిం
పడరఁగఁబెక్కురూపులయియక్కటికంగలరాచగీములం
బొడమిసుగంబులొందెననఁబొల్తురునాఁడెపురాచకందువుల్. 27

చ. చిలువల పేరులుం; బునుక ; చిచ్చుఱకన్నును ; దువ్వితోలు; పు
వ్విలు దొరబూనిపీడితన పేదఱికంబును బాఱఁదోలఁడే

మలవిలుకాఁడు లిఖ్చిదొరమాని; తిరంబుగమాకు సేస్తుఁడై
పాలిచినవంచుఁబల్కుదురు ప్రోలఁదలిర్చెడు మేటికోమటుల్. 28

గీ. ఇండ్లఁదఱుగనియొడమి పెంపెసఁగుచుండఁ, బాఁడి పంటలనేవంక నీడులేక
నేలజేజేలపైబత్తి గిలుకొలిపి, కరము వెలయుదురప్పీటఁగమ్మతీండ్రు. 29

సీ. పులిమీసములైనబలిమి మైఁగైకొనియుమ్మ్యాలబూఁనెడునుదుటుఁదనము
ఆముకేనికకొమ్ములైనఁజేకొని నేలఁబడఁద్రోయఁజాలిన బంటుఁదనము
సింగంపుజడలైనఁజేపట్టి తెగువచేఁదెగలాగనోపినదిట్టఁదనము
చిలువకోఱలైనఁజిటికలోఁబెఱుకంగఁజాలినసరిలేని జాణతనము
గలిగికడుబెట్టిదంబగుకయ్యములను, వెన్నుగాన్పింపకెంతయు వెక్కసంపు
మొక్కలంబునుజూపుచుఁబోరునట్టి, పోటుబంటులుపాల్తురాప్రోలియందు. 30

గీ. విరులతూపులఁ; జెఱుకువిల్ విడిచిమరుఁడు, ప్రోలి మేడలనకయాడుపూవుబోఁడ్ల
బొమలువిల్లుగఁ; గనులుతూపులుగఁదాల్చి, మేటివిలుకాఁడనంగను మెప్పుగాంచు.

గీ. మెలఁగ మెప్పొందివచ్చినమలలవంగఁ, బుడమిమీఁదనువాలిన మొగులులనఁగఁ
బగటిదొరదోఁచ బెగడొందిపాఱుతెంచు, చీఁకటులనంగ నెనుఁగుల్ చెలఁగు వీట.

చ. నడకలలేడి రౌతుదొరనానగొనంగనొసర్చి; సింగమున్
గడునడకించియెల్లునఁ; జొకాటపుదాఁటునఁబ్రొద్దుచట్టుఁగే
రడములుపల్కి; ఒల్పిడుగురచ్చలఁబెట్టికడించి తెంపుచే;
నడరునుగుఱ్ఱపుంగొదమలచ్చటలెక్కకుమిక్కుటంబులై. 33

సీ. పూవింటిదొరపాత్రమునఁగ్రాలుకందువల్ పులుకాసిపులుఁగులింపుగను నొడువ
గమగమవలచుచొక్కపుఁదావి వెదజల్లుపుప్పొళ్ళతిప్పలొప్పఁగఁ జెలంగఁ
దుమ్మెదల్ తేనెకుత్తుకబంటిగాఁద్రావి రొదసల్పి దెరువర్లమనలుగలఁపఁ
జిగురుపేసంబుమచ్చికఁగ్రోలి కెంపుకంటులుజానుగులకువిందులు పొనర్పఁ
జెలువుమీఱినచీఁకటిచెల్లఁగాంచి, మొగుళులనినట్టువము నెమ్మితెగలొనర్పఁ
బూలవిలుదొరచిలుకులసాలయనఁగ, బూవుతోఁటలు పాలుచునాప్రోలియందు. 34

సీ. విరజాజిగుత్తులు వేమాఱుకదలించిదొరలేనితావులు దొంగిలించి
సిరమైననెత్తమ్మివిరులమీఁదను వాలిబలుతుమ్మెదలదిమ్ముఁబొఱదోలి
కన్నెగేదఁగిపూవుగములపైనొగిఁజేరివిరిపొడులందందవిజ్జరాల్చి
కమ్మపూఁదేనెవంకలపొంకమునుగాంచికడువేడ్కమైజలకంబులాడి

మేలిమికడానిమేడల మెలఁగునాలు, మగలమేనులనలరుచెమ్మటలడంగఁ
జేయుచనయంబుఁ బ్రోలినిబాయకుండుఁ, జలువలకునెలవగుకరువలినిసుంగు. 35

గీ. అక్కోటికనేలురాజవాహనుఁడనంగఁ, దనరునెకిమీఁదుపజలనందఱనువసదు
బంధుగులయట్లుకాంచుచుఁబలువగముల, వెదకికడతేర్చుచునుబాడివీడకుండ. 36

సీ. తనవాలుఁగీలు వరాయనికిమారుకయుసుగ్గంపంపుమలమీఁదిగాలిగాఁగఁ
దనమేటికీరితితలిరుబోణికినాల్గుకదిజగంబులునాటపట్లుగాఁగఁ
దనతేజువేఁడివేల్పునకుజగంబెల్లగొనబైనతమ్ములకొలనుగాఁగఁ
దనసోయగపుగాలమునకంగునఁ జెలంగువాలుగంటులమదుల్ మీలుగాఁగఁ
దనగుచాగంపుఁజెన్నిటిదారకల్లి, కడలికొండొకచిఱుచాటిపడియగాఁగఁ
బుడమినలుహజ్జలనుబాడివిడువకుండ, నేలుచుండెనుమండికినింపుదొడర. 37

సీ. తనమాటజవదాటకనయంబుఁ దనసాటివారలందఱునుబరాబరులు సలుప
బలితంపుఁబులిసైనఁబులిపులియొనరింపఁగలలెంకకూటువగొలుచుచుండ
మానిసిరూపునిమ్మేడఁబొడమినకరివేల్పునిపజల్ గడనసేయఁ
బగగొన్నవారైనఁ బలుమాఱుతనగొనంబులనెంచినోరారఁబొగడుచుండ
నాడితప్పక; పాడినివీడకెట్టి, సెరగుపారసిననరయుమఁజిన్నపెద్ద
యంతరువెఱింగిరాజవాహనుఁడుపుడమి, నేలుఁదగవరులెల్లఁబురేయనంగ. 38

సీ. తామరపూఁజాలితలిరాకుబోడిక్రొవ్వెదఁ గోడిగంబాడివిప్పివైచి
పులుఁగురారౌతుగాదిలియన్నమొలఁదాల్చుచీరచెఱంగును జించివైచి
వినుద్రిమ్మరులమ్రాఁకులనుగ్రాలుపెనుపండ్లగొలలన్నియును నేలఁగూల్చివైచి
కిత్తికన్జగజెట్టికుత్తికంగొమరారునీలిడాల్ పరికించి మేలమాడి
నిండుజాబిలిగుండియల్ పిండిచేసి, పలుకువెలఁదుకచెలువునిపనఁటిగముల
నలముకొనియెనురాజవాహనునియసవు, వెన్నెలలుమిక్కుటంబగువన్నెమీఱి. 39

క. లీలావతియనియెడునిల్లాలొక్కతెగలదుజేనికాబిడమగనిన్
వేలుపువలెఁదిలకించుచు, నీలువునందనకుఁబుడమినెనలేకలరున్. 40

సీ. మగనిమాటకుమాఱుమాటాడిరెఱుఁగదునొచ్చిననోరనునుడువదొకటి
తిలకించుఁదోఁబుట్టుగులమాడ్కినొరులనుగాపాడుననదలఁగనికరమునఁ
బొలియింపఁజాలదుచలిచీమనేనియునందఱుఁదనవారియట్లసాఁకు
దురుసుపలుకులునాల్కతుదకురానీయదుకలనేనిపలుకదుకల్లమాట

సలుపునుడికంబు పెద్దవారలనుగన్న, విడువఁదగునవసాన నెయ్యెడలనైనఁ
గొండెకత్తెలఁ జేర్పకుమంచ నెపుడు, చెలువకెనయైన క్రొత్తడిగల దెప్పఁదమి. 41

సీ. పాలఁతితాల్మికి నేలపువ్వారుబోణియు బాపురే! యనివింతపడిపొగడఁగఁ
గలికియీలువుఁ కుకట్టు రాపట్టియునరసే! పురే! బళే! యనుచు నెన్నఁ
బడఁతిచక్కఁదనంబుఁ బరికించి యించువిల్ దొరసానిమదిని నుందుడుకు చెందఁ
బ్రోయాలియీగి పెంపునకుఁ జాగపుఁజెట్టు వెగ్గలాబగునాన వెల్లఁబాఱఁ
బుడమిఁబొడమినపలుకుపూబోణియనుచు, మేనుదాల్చినక్రొక్కారు మెఱుపటంచుఁ
బజలుగొండాడబంగారుపతిమజాడ, నలరుజవరాలు రాజవాహానునియాలు. 42

క. అయ్యాలుమగలు గాటపు, నెయ్యంబునఁ గాపురంబు నెరపుచు నెసఁదర్.
దియ్యందన మెసఁగఁగమరు, నయ్యయుఁబాల్కడలిపట్టియట్టులనుండెన్. 43

చ. మునుపాక గోరవుంకలన మొక్కలమొప్పఁగనిల్చి మార్తురన్
దునుముచు సోనకుత్తుకను ద్రుంపఁగవచ్చెడు ముల్కి కడ్డమై
తనమెయిగడ్డిపోఁచగ నెదందలపోయుచు వీడి; సామియ
ప్పను మొగినీఁగ నేఁడతనిముద్దుపాలంతుకచూలుదాల్చుటన్. 44

ఆ. తనమగండుకెడసెనను సుద్దియాలించి, డెందమునను మిగుల కుందిసుక్క
మగువయొక్కనాఁడు మగబిడ్డఁగని మేను, విడిచియప్పుడె చేరె వేల్పుటెంకి. 45

ఉ. అప్పుడు వేగులేగియది యంతయుఁ దెల్పఁగఁ గుందిదాదులన్
గుప్పనఁ బిల్చి తోఁడు "నిసుఁగుంగొని తెండ" నియానతీయ సా
చొప్పనఁ దెచ్చి కందువునుజొక్కపుటంతిపురంబుఁ జేర్పఁగా
ముప్పిరిగొన్న మక్కువను బ్రోచెను తోనియనుంగుచానయున్. 46

క. తనకుం బిడ్డలు లేమిని, దనబిడ్డనిపగిదిఁ జూచితలిఱంద్రులువో
యినకొఅఁతయొదవకుండఁగఁ, గని సాఁకుచునుండె తోఁడుకనికరము మెయిన్. 47

గీ. అంతకొన్నాళ్లకా తోనియనుఁగుమగువ, కరువుతాల్చుడుఁ జిట్టుముల్ గడితమయ్యెఁ
గోరికలు మిక్కుటంబయి కొనలుసాగెఁ, గానునకుఁగద్దెనొకవింతకలిమి పెంపు. 48

గీ. పగడపుంజిగిఁ దెగడెడు చిగురుమోవి, తెల్లపూవు తెఱంగున వెల్లఁబాఱె
మించువాలును గేరెడు మేలఁతయారు, నల్లత్రాఁచును బలుమాఱు నవ్వఁజొచ్చె. 49

గీ. పుడమిపూబోణియాలేమ కడుపునందుఁ, గూఁతురై పుట్టవలెనను కోర్కెఁజేసి
మున్నుగాలోనఁజూచ్చుచునున్నదోయన, మగువకును మిక్కుటంబయ్యె మంటిచొఱ.

క. అకుఁగాముకొమ్మ్యూ; నడకలు, కడుఁదొట్రిలె; బడలికలును గాటంబయ్యెన్;
దోడవప్రల్లాక కొన్నిసవలెను, బడఁతుకకును జాలాలోకింతవఱలెఁడునవనన్. 51

గీ. నెలఁతుకకు నిట్లు తొమ్మిది నెలలు నిండె, నంత నొకనాఁడు బంధుగులలర; సాటి
గ్రహాలు గంటలు హోళి మైగడన సేయఁ, గనియె నారామిటారిచక్కని కొమారి. 52

వ. అప్పుడు రాజవాహనుం డింతంతనరాని సంతసంపు వేలుపుజాలున నోలలాడి; యిలువేలుపులకు హోళివిూఱ జోహారువులొనరించి! కడునడఁకువను బుడమిరొయిన యంత్రము దనకిడిన యుడుగరలఁ బుడమి జేజేలకుఁ బసవనంబుగ నొసంగి; యొక్క చక్కని మూరుతంబున గారాబుకూఁతునకుం గళావతియనియును; దనకుసుఖులొసఁగిన విసువాసంబునం జేసి పడవాలుబుడుతకు విజయసారుండనియును; బేళ్ళిడి డెందంబున మఱియొక తెఱఁగున నఱవలఁపక యిరువుర నొక పరుసునఁ బరికించుచుఁ గంటికి ఱెప్పయుంబోలె నరసికాపాడుచుండె నటుపిమ్మట. 53

గీ. పూవిలువజీరుసోయగముననువ్వు, ముద్దుకొమరులసరవినాముద్దురాలు
కాంచెనిరువురఁదనదువంగడపుఁబాల, వెల్లి వెలయించు నిండుజాబిల్లులనఁగ. 54

గీ. రాజవాహనుఁ డెంతయురహినిపెద్ద, వానికిడియెను బేర్వీరసేనుఁడనియుఁ
జిఱుతవానికి విక్రమసేనుఁడనియు, విందులందఱుసంతోసమొందుచుండ. 55

చ. బుడుతలకిట్లు పేళ్ళనిడి ప్రోచుచునుండఁగఁగొన్ని నాళ్ళక
య్యొడయని ముద్దులాఁడి మెయినుప్పతిలెం దెవులొండు; వెజ్జుల
ప్పుడుకలమందులెల్లఁ గొనపోయి యొసంగిరి కానియించుకేన్
బొడవడపయ్యె మార్గ్మగను పొందినయట్లు వెలందిమిన్నకున్. 56

క. ఇట్టులు గొదవఁ దెవులున, నెట్టెట్టొకొన్ని నాళులిడుమలఁబడి మై
నట్టె! డిగవిడిచె; బుజపుం, బుట్టువు దొరముద్దరాలు పొగులఁగ విందుల్. 57

గీ. అప్పుడేలిక తనజవరాలు వేల్పు, పట్టుఁజేర నెడందను బిట్టుగాల్చు
నుత్తలపుటెంగలంబునకోర్వలేక, తొయ్యలిఁ బలంచియిట్లువందురఁ దొడంగె. 58

చ. "పడఁతిరో! తోడినీడవలెఁ బాయకయుండెడు దానవిప్డునన్
విడిచి సురుంగఁగాఁదగునె వేలుపుటెంకికి; నింక నెట్టునే
నిడివిగఁ బొంగివచ్చు బలు నెంజిలిసంద్రము నీఁదుదున్; గటా!
యొసలు దొరంగకుండ నెటులుగ్మలిరో! నిలుపంగ నోపుదున్. 59

క. నీమేనన నామేనన, నోమగువా! వేఱుకలదె? యొక్కటికాదే
నీమేనిఁగానకున్నను, నామెయి నిముసంబు నిలుచునా? విరిబోణీ! 60

సీ. సకియరో! నామాటజవదాటియొఱుఁగవుబొంకులమారులపొంతఁబోవు
పెనుబూటకపుమాటలను జెంతఁజేర్పవుగయ్యాళిచెలులనుగాంచఁజనవు
కొలువుడుకాంద్రఁ డెక్కుడుకూర్మిఁ బ్రోతువుకోరిక్కమైననదలకుయ్యావిందు
కనుఁగొందువొకచిల్లిగవ్వగాఁబెఱసొత్తుఁబరసంబులాడవుపలువనైన
విందులంచును బెఱలంచువీసమైనఁ, దలఁపవఱనీదు డెందపుఁదమ్మినకట!
పొందఁగలనటెనీవంటిపూవుబోఁణి, నువిదరో! యింక వేయిపుట్టువులకైన. 61

గీ. కనులపండువునకుముగింపునఁబొనర్చి, యెలమియనుమేడవాకిలితలుపుమూసి
మదియ నెఱపెనుదివ్వియమట్టుపెట్టి, నన్నదఁజేసిచనితివేవన్నెలాఁడి. 62

గీ. కటకటా! నూరెఱుంగనికందువులను, నమ్మికొలిచెడునుడిగంపుఁగొమ్మగముల
నుసుఱులొక్కటిగానున్నయువిదగుంపు, వదలిచననెట్లుచుదిగొల్పెవాలుగంటి!'

మ. అనియిట్లెంతయుఁగొందలంపడుచునొయ్యారంపుఁగ్రాల్గంటిమే
ల్గొనముల్ చెయ్వులు వేమఱున్ దలఁచు మన్ లోలోఁగుమారిల్లుచున్
గనులన్ ముంతలఁబోసినట్లులుగనీర్గాఱన్వగంబొందున
మ్మను జేనింగనియూఱడింపుచసిరమ్మంతుల్ కడున్బత్తిమై. 64

క. దిట్టతనంబున జేజే, గట్టును మేనఱికమాడఁగలదిట్టఁడవీ
విట్టులనుగుట్టుచెడికడు, బిట్టుగవాపోవఁదగునె వెంగలికరణిన్. 65

క. కటకట! రారేవెలుఁగా!, దిటవించుకలేకనీవదిగులొందినచో
నటమటముదీర్చిమముఁజెం, గటఁజేరిచియింకనెవరుకాతురొ? చెప్పమా" 66

ఆ. ఇట్టుప్రిగడలాడునట్టిచల్లనిమాట్ల, లెల్ల జేనిమదికిజల్లెడంకుఁ
బోసినట్టినీటిపోలికవితగాఁగఁ, బెద్దమంతువలుకునొద్దఁజేరి. 67

వ. "అక్కటకటా! రాచుక్కలదొరా! పెక్కుసంపుటెక్కటులకు మది చిక్కించేసి నిక్కంపుఁ దెలివితేటలు వీటిబుచ్చుట నీబోటి మేటికిం బాటియగునే? మెయితాలుపులకుఁ బుట్టుటగిట్టుటలు మొట్టమొదటనే కట్టిఁడి తామరపుట్టువు వ్రిన్ననువున బన్నియుంచెఁ గావునఁ బుట్టినవెల్లం గిట్టుట సాజంబు. తోడినీవపోడిమిని వీసకయునయంబు మిత్తి వెనువెంట హత్తియుండి తఱిఁగనిపెట్టి యెట్టిబరవసంబుగల వెట్టులనైన నొక్కపెట్టునఁ బొట్టంబెట్టుకొని పోవుంగాని నేలకలంతవట్టునుట్టికట్టుకొని యుయ్యెలలూఁగనిచ్చునే. వేలుపులతెరువును మేలమాడనొకో యనన బ్బురంబుగఁ బెరిగిన గుబ్బలులకును; బుడమిపడఁతుకకు మొలనూలివడువున నడరుకడలికిని; నారులనాలింట నెపతెగకుంశుఁ బాఱునేఱులకును ; గొందంపుఁ దలమాటునఁ గూరుచు

మిత్తి చెలువకుం బులుపులుపరకలుగాక మానిసి పురువులన నొక లెక్కయే. బో
టుల బాటసారులును; గడలిం బడవలవాలుములును; వెల్లువలం బుల్లలగుంపును;
వేలుపుతెన్నున నీరుతాలుపుజాలును; గూడి వీడెడుజాడను గాపురపుఁగడలి నాలు
మగలు; నన్నదమ్ములుఁ; దల్లిదండ్రులు మొదలుగాఁగల బంధుగులు పొందుగఁ గొ
న్నాళ్లు కూడియుండి పిదప వీడుచుందురని పెద్దలు తద్దయువక్కాణించిన సుద్దుల
నాలకింపలేదే. ఇందులకై వగలం బొగులందగదు. కావున మగువయెడంగల తగులం
బును దిగవిడిచి; బగబగరగిలెడు దిగులును దిగఁద్రావి; తెలివి దివ్వియ డెందంబునం
గ్రందుకొనంజేసి దొరినగారాబు టొయ్యారికి నోరెపుఁగళ్లును; నీరును; నూవులును
మొదలుగాఁగల పెఱచెయ్వులొనరింపు" మనవుడు నారాబొబ్బ మెకంబుకొంత ని
బ్బరంబు నెమ్మదిఁ బ్రబ్బికొనంజేసి తన పన్నెలాఁడికిఁబున్నియపు జగంబులబ్బుట కె
న్నెన్నియో పెఱజగపుఁ గర్జంబు లొనరించి కొడుకులం గూఁతుం జూపెట్టుకొను
చు నెట్టెట్టో మనుగడ గడపుచుండె నంత కొన్నినాళ్లకు. 68

ఆ. ఉన్నవాఁడ్రఁజూచి యుడుకార్చుకొనకుండఁ, గన్నుఁ బ్రామికొడుకుఁగవనెవండొ
డొంగిలించివేసురింగఁ; దానెచోటికో, కీడుతఱిని మేలుకూడుటరిది. 69

క. వెతపడుచుచుఁదనకొమరుల, వెతపటకైకడలకెల్ల వేగరిమూఁకఁ
జతనమునఁ బంచెనొడయఁడు, వితయయ్యెఁ వారలెంతవెదకినఁ దుదకున్. 70

ఆ. అపుడురాచసింగమారాటమునుబొంది, తనయునుంగుకొమరులనుదలంచి
కనులవేఁడిసీరుకాలువలైపాఱఁ, బట్టరానివంతనిట్టుగుందె.

సీ. "చిన్నారిపొన్నారిచిఱుతకందువులార! బలుపున్నియంబులపంటలార!
కలువలనూడువంగడపుఁ గ్రొన్నెలలార! గొనబైనరతనాలకొట్టులార!
కలుకులుమెచ్చుచక్కఁదనంపుగనులార! ముదిపెంపుముద్దులమూటలార!
రాణనొప్పారెడురాచయేనుఁగులార! దొరలేనినాపాలితోడవులార!
పోయితిరె? యక్కటా! నాదుపొందువిడిచి', యనుచుఁబలుమఱువెతలొందు; నన్ని కడల
కలయబరికించుఁ; దలవోర్చు; నలుపఁగీత, నెపఁదనువలంచిరాపడువెడఁగు పగిది.

గీ. అంతపల్లాయనంబువాఁడగుడెంచి, పలుతెఱంగులనూఱడింపఁగఁగలంత
కొంతదిగఁద్రావిడిటవునుగుడుడుపఱిచి, యెట్టులెట్టులొ ప్రొద్దులునెట్టుచుండె. 73

గీ. తప్పిపోయినకజ్జిలుతనకుమరలఁ, బొడవడకయున్నఁదనయొఁడుబొట్టియకును
[illegible]

వ. ఇట్లు తలంచి తన డెందంబు తీఱని కొంచెలంబున మునింగియున్న కతకంజేసి రా
చఱికపుఁ బనులపై నేవపాడమి; యవి యెల్లం దన ప్రెగ్గడతలనిడఁబోవ నతండందు
లకియ్యకొనక తనయొడయనికి మరల పెండిలిపై నిచ్చయొదవించి వెనుకటియొసఁగుల
కు విడుమరగావింపనెంచి యిట్లనియె. 75

సీ. "కడిఁదికొండలములన్నాటంపుఁజీఁకటుల్ తొలఁగింపఁ జేటవెన్నెలనెలంత
సెరగుల్న్గోనఁజెచ్చెరఁదున్కలొనరింపబలితంపుగండ్రగొడ్డలి నెలంత
దోసంపుటసటవంమురుచున్న యవనునఁ జేయిచ్చిప్రోవనెచ్చెలి నెలంత
కనలేనిగడితంపుఁగాపురంపువిలాఁతినోడఁగూర్చినదుపఁ బ్రెగ్గడ నెలంత
యెడఁదనంటినయుడుకులవడినడంపఁ, జలువలనొసంగుపన్నీటికోలను నెలంత
పున్నియంబులకిక్కయౌముత్తి మేడ, తెరవుచూపింప నెత్తినదివ్వె నెలఁత. 76

చ. అలసటనొందిడయ్యె నెపనల్లనసంచ తెఱంగుమీఱఁగ
జ్జలకరుదెంచి; తావివెదచల్లెడుపైఁటచెఱంగునన్ మెయిన్
జలువలె సంగవీచుచును; జక్కరపల్కులమించుతీయనౌ
పలుకులనాడిలోఁగలఁతపాచునదారయఁ బెండ్లమేగదా. 77

ఆ. కొలలనెల్లమాపుఁ; గొందలంబులఁజోపుఁ, గొలముపెంపుచేసిగొనబుచూపు
నాలిఁబోలినట్టిదాలియేగాకవే, ఒండులేదుసుమ్మువండిమగఁడ ! 78

గీ. ప్రెగడవితమునహితవునువినిచి; కన్న, తల్లికైవడినోరెమెంతయునొసంగి;
పనులబానిసవలెఁబాటువడి; సుగంబు, వెలవెలఁదివోలెఁగూర్చునజెలువమిన్న.

గీ. మగువమగవానియొడలిలోసగమటంచుఁ, బ్రొనుడుగులాడుచుండుమగానఁజాన
లేనివాఁడారయఁగనఅమానిసిసుమి, వేవెలుఁగువంగడపునిందురేవెలుఁగ ! 80

గీ. కనుక నామాటకొనుగావనక ! సోయ, గంపుగనియగునొకవాలుగంటికేలు
పట్టి; మమ్ములసంతోసపెట్టి; నిలువఁ, బెట్టుమీయిల్లు; చెలఁగంగఁజుట్టలెల్ల"

గీ. అనుడునమ్మాటలకు నెపనలరిఱేఁడు, మంజుభాషిణియనియెడుమగువనోరుఁ
బెండ్లియాడెనుగానియావెలఁదిమొదటి, పెండ్లమునుబోలుగొనమూలెవ్వియును లేక.

సీ. అనయమ్ము పెఱఁగీములను ద్రిమ్మరుచునుండుజంకదొక్కించుకబొంకుటకును
బలుకుపల్కునకుబాసలుపెక్కలొనరించునలుకుసెంపదుదోసములనొసర్ప
మగసిమాటనుదాఁటమొగమోటనొందదుకల నేనిఁదలఁపదుకనికరంబు
పనివాండ్రఁబురువులపగిదినిబరికించుఁదనమేలెతాఁగోరికొనుచునుండుఁ

దోడిచేడెలతోఁ గయ్యమాడుచెపుడు, గరువపడుచుండుఁదనకున్న కలిమి నెంచి
యెంతవారలనేనియునీసడించు, మంచిచెడుగులెఱుంగకమ్మించుబోణి. 83

గీ. అజగాజంతతనయొడయనితలంపు, నెఱిఁగియున్నదిగావున నెట్టులైన
సవతికొమరితెనల్లుఁడౌచంద్రవర్మ, కిచ్చిపెండిలిసేయింప నెంచుకొనియె. 84

క. ఏలికపిమ్మటనాతని, నేలికయనిపేరువెట్టియెల్లపుడమిఁదా
నేలుచుమోయిగ; సరినవ, లాలన్ మీఱంగ నెవఁదలంచెనసమునన్. 85

గీ. అక్కఁటతంబునఁవనమది వెక్కసంపు, టలుకగలవయ్యుఁజేనియలోలుకఁ బైకిఁ
బలుకుచుండెనువనమాలుపట్టితోడఁ, గసవుగప్పినబలుబావికరణినపుడు. 86

క. తనచేరువదొరబుడుతకుఁ, దనయనుఁగుంగొమరితెకునుదగునొజ్జలతో
డనుజదివించెనువిద్దియ, లనువుగనాయొడయఁడెల్లఱరుసమునొందన్. 87

క. చదివెడునపుననొజ్జల, కెదురకఅపునట్లువారలెల్లచదువులన్
దుదదనుకఁజదువఁదొడఁగిరి, యదిరా! యనిచూపఱెదలనబ్బురపడఁగన్. 88

ఆ. చదువఁజదువఁ జెలివిఁబొవలిరాయిర్వురు, విద్దెలందుమంచిబుద్ధులందుఁ
బొడమియెపుడునాఱిపోనిసంగాతమన్, దివ్వెకూడమదులనివ్వటిల్లె. 89

సీ. చదువులుచదివిరామొదటివేల్పనియుననయంబుఁదలవంచుకొనకయున్నె
కబ్బంబుఁగూర్చిరాకలుఁగుపుట్టుగునిరాబారియేనియుసిగ్గుపడకయున్నె
వీణియల్ మీటిరావినుచూలిచూలియేన్గడిగిల్లులోనరింపఁగడఁగకున్నె
బవరంబొనర్చిరాబంతితేరుల జేనిపట్టికేనియుబీతుపుట్టకున్నె
యొల్లవిద్దియలకువీరెయెల్లయనుచు, నందఱును వేయినోళ్ళఁగొండాడుచుండఁ
బురుడులేకచెలంగిరాపుడమి జేని, యనుఁగుబొట్టెయుఁబసవాలుగనినపట్టి. 90

గీ. ఇట్లుకొన్నాళ్లుగడవనయ్యిద్దఱకును, జిఱుతతనమించుకించుకతొలఁగిపోయి
యెల్లసుగములకెల్లనైయొసఁగెడునెల, జవ్వనము మొలకెత్తఁగఁజాగెనపుడు. 91

సీ. కలువరేకులకువంకలనొత్తుకనుఁగవఁదనిసిగ్గొకించుకగునిసియాడ
నలఁతిలేనగవువెన్నెలగుంపులెంతయుమోముకల్వలజేనిముసురుకొనఁగ
మురిపమింతయులేనిముద్దుపలేఁబలుకులఁజిన్నిపూఁదేనియల్ చిందుచుండఁ
జెలువమన్ మిన్నేటియలలోయనంగ నూగారుతోడనెతఱులలమికొనఁగ
వేల్పురాజాలనెఱికురుల్ పిన్నఁబుచ్చు, నడలబెడఁగునేనుంగునవ్వుచుండ
నాఁడునాఁటికిమేల్జవ్వనంబునింగల, కొనలుసాగఁదొడంగెనకోమలికిని. 92

ఆ. చెలువుహూపుగొనినచెలువున; బంగారు, పతిమయుసుఱుదాల్చుపసిడి; మేలుపు
పుష్పమినిల్చినట్టివడువున; నక్కొమ్మ, జవ్వనమునమిగులజానుమీఱె. 93

సీ. మోముసింగారంపుముప్పిటఁబొసమినతెలివమ్ములట్లకన్నులుచెలంగఁ
జందురునందున్నకందుమాదిరిమొగంబుననూగుమీసాలుపాలుపమీఱ
నలరువిల్దాలుపుకోలువుకూటపుఁబీటవడువున ఱొమ్మొంతో వెడఁదయయ్యె
నేనుంగుతొండంబునెక్కసక్కెములాడుపోలికఁ గేల్దోయిపొడవుమూపె
నెలుఁగుమబ్బులరవలినిగెలువఁజాగె, దిట్టఁదనమెంతయునుమదిఁబట్టువడియెఁ
గూర్మిదళోవాయికాంచినకొమరునికిని, దలిరుపాయంబుగలిగెడుతఱినిసంత. 94

చ. వలపులపట్టుకొమ్మ; తెరువర్లకుబెబ్బులి; జాజికొమ్మకుం
దలఁపనికీడు; తుమ్మెదలదండునకుందొలినోముపంట; రా
చిలుకలమూఁకకిమ్ము; పెనుచెట్లఁజిగుర్పఁగఁ జేయుసామి; కో
యిలగుమికాటపట్టు; చెలువెమునసామనివచ్చెనయ్యెడన్. 95

సీ. రాచిల్కలకునకఱ్ఱరంబులనచ్చెసంబొదవింపవచ్చినయోజ్జనంగఁ
గెంపుకన్నులుఁగురాగుంపువాకట్టులవిడిపింపవచ్చినవెజ్జనంగ
మ్రోడులనంటినముసలితనమెల్లఁ బాపవచ్చినరాబారియనఁగఁ
బొలయల్కగలయాల్మగలచేరువనుగూర్మిగలుపవచ్చినచెల్మికాఁడనంగ
వెలఁదివిడిచికలంగెడువేడ్కకాండ్ర, బొబ్బలిడఁజేయు పెనుగుండెదెబ్బయనఁగ
నెల్లవారలమదులకు నెలమినొసఁగు, సామని చెలంగెమిగులసొంపావటిలఁగ. 96

ఉ. పండినయాకులూడ్చిపరువంపుఁ జిగుళ్ళనుదాల్చిచెట్లుక
న్పండువొనర్చెఁ; గానయనుపైదలియామనితేనిరాకకున్
నింపుతమింజెలంగికడునేర్పుగఁబ్రాఁదొడవుల్ విదుర్చుచున్
మెండుగఁగెంపుఱానగలమేననుదాఁగయిసేసెనోయనన్. 97

సీ. బట్టుపైపులుకాసిపిట్టలగ్గింపఁగోయిలకూఁతబూరకొమ్ములుగమొరయ
విరిసినమోదుగువిరులదివ్వెలుగ్రాలఁగమ్మపుప్పొడిదుమ్ముగ్రమ్ముకొనఁగఁ
జిగురుటాకులులాలుజెండాలచాలుగనెల్లతుమ్మెదదిమ్మవెల్లువలుగ
మొగిలిపూరేకులుముల్కులగమిగాఁగవలిగాలియులివుబేరులుగఁబఱలఁ
దనకుదగ్గఱచుట్టమైతనరునలరు, విలుదొరనుగూడిసంపెగవిరులతేరి
నెక్కితెరువర్లనేఁదఁగనెనఁకలంచి, దాడివెంచేసెసామనిఱేఁడువోలె. 98

గీ. ఆడవికన్నెకునామునియొసయనికిని, బెండిలియొనర్పనదనను వెలఁదిమిన్న
యిడినముత్తెంపుఁబ్రాలననడరెఁగాన' నెల్లెడలమల్లెమొగ్గలు పెల్లుగాను. 99

సీ. చిలుకలపలుకులెతోలినుడువులుగాఁగఁబలుమొగడలు సేసఁబ్రాలుగాఁగఁ
దేఁటులరొదపెండ్లిపాటలుగమిగాఁగననజొంపములుదోరణములుగాఁగఁ
గలికిశిప్పరపుఁదిప్పలుతిన్నియలుగాఁగఁబుప్పొడుల్ గందంపుఁబోడులుగాఁగఁ
దలఁబ్రాలుమల్లెపువ్వులకూటువలుగాఁగఁజేఁగపూఁబొదలుపందిరులుగాఁగ
మివులపూచినమోదుగుపువునివాళి, పళ్లెరముగాఁగ; వలికరువలినిగడలు
చెట్లఁబ్రోఁతలుబేరులైచెలఁగఁ; గాన, చేడెనామునిదొరపెండ్లియాడెనపుడు. 100

గీ. మున్నెపోయినవలపులుపాడమెమఱలఁ, జెట్టులకుఁ; గెంపుకన్గలపిట్టలకును
జెసిమొఁజిననాఁటికాకులచెలిమియపుడె, జగమునకుఁబర్వెనొకవింతజవ్వనంబు. 101

క. అడవియనుపడఁతియలరను, కొడుకునుగనెనన్నమాటగుప్పనవినియు
ప్పాడెపిల్లలనిపఁదొడఁగెను, గడుసంతసమునను గ్రుడ్డుకానుపులెల్లన్. 102

సీ. గుజ్జుమావులమీఁదఁగూర్చుండిచిలుకలువిరివిల్తుపొత్తంబువిప్పిచదువఁ
గడిమిచెట్టులఁగెంపుకంటులింపుగఁబాడిపలతోనినిదురమేల్కొలుపుచుండ
జాజిపూఁబొదలలోజమిలిముక్కాలులుతియ్యవిల్కానిపద్దెములుచదువ
సంపెంగ్రకొంబూవుచప్పరంబులఁజెలిపులుఁగులునురుపాటచెలఁగిపాడఁ
జలువలనెసంగువలికరువలినిసుంగు, చెఱుకువిలుదొరరాకమచ్చికనునొదువ
వేడుకలకెల్లనెల్లయైవెలయుచుండెఁ, బూవుతోఁటలుగడితంపుఁబొలుపుమీఱి. 103

సీ. జముకడపడఁతుకకొమరుఁడైకానయన్నిరిపెంపఁబొదరిండ్లఁబెరిఁగిపెరిఁగి
తేఁటిబోటులజోలపాటలఁగడుఁజొక్కితీఁగెయుయ్యాలలఁదూఁగితూఁగి
తమ్మిపూఁజెఱువులకమ్మబూఁదేనియలానుచుజలకంబులాడియాడి
కడునెమ్మదిసినడకలయందుఁదలకూర్చిపుప్పొడితిప్పలఁబొరలిపొరలి
చిన్ననాఁటనెమిక్కిలిచేవగలిగి, తెరువరులఁబట్టిపీడించుతెఱఁగెఱిఁగి
పావనయొనర్చుచామనిసామియాన, మరునిచెలియైమెలంగుఁదెమ్మెరనిసుంగు. 104

వ. ఇట్లెల్లయయుల్లంబులకింతంతనరానిసంతసంబొదవించుననకారుచాఁగుచున్నయదనున.

సీ. తొలకరికల్కుపుల్గులనెన్నఁపలదిద్దుమెట్టదమ్ములజిల్గుమట్టెలలర
నీలికల్వలడాలుడీలుసేయుఁగఁజాలుకనుఁగవసఱసిగ్గుగడలుకొనఁగఁ
జిందంబునొగినవ్వునంపంబుగలకుత్తికనుముత్తియపుఁబేర్లుగ్రాలుచుండఁ
ఛలిమటాకులఁబోలువలికికైసమ్మెలవిలువటాల్గలయుంగ్రములుచెలంగ

ననదుకొనునకొ్రొద్దాణమందమొసఁగఁ, జెవులకునుగమ్మలొకవింతచెలువుఁగూర్పఁ
బుడమిఱేడొడయనిగారాబుబుడుతవచ్చెఁ బూవుఁదోఁటహొరంగునుబొడగనంగ

ఆ. ఇట్టులొక్కరితెరువునే తెంచియాయింతి, మిన్నయొక్కపొన్నగున్నపొంత
వెన్నెలదొరజాలతిన్నెపైఁగూర్చుండి, కొంతయలఁతఁదీర్చుకొనుచునెదుట. 107

సీ. విరితేనియలతీపు వేడ్కఁ గాంచ్రక్కుఁజూపు బలితంపుఁదేఁటిబోటులపొరిఁగుఁ
బండ్లగుత్తులుడుల్చి నగ కాంచ్రనోగిఁబిల్చి చవిచూపురాచిల్కసకులపాలువుఁ
జిగురులఁదమకిచ్చు చెలిమికాంచ్రను మెచ్చు చెలువంపుటాఁడుకోయిలలసొగసుఁ
దమ్మితూఁడులొసంగు నెమ్మికాంచ్ర బెడంగు తలఁచు రాయంచతొయ్యలులపొసఁ
గాంచి;తమిమించి;యెలమినగ్గించి. ,,యరరె! చెఱుకువిలుకాఁడ! నీపనుల్ చిట్టకములు
రెంటినొక్కటిచేసెడుదంటతనము, నీకకలద,, నికొండాడెనెలఁతమిన్న. 108

గీ. ఇట్టుకొండాడి ''శోరినయెమ్మెకాంచ్రఁ, గలసిదొరలేనిసుగములఁగాంచుటకును
బులుఁగులేమేమిచేసెనొపున్నియములు, బత్తివెలయంగఁదొల్లింటిజాములందు. 109

గీ. అట్టికలిమికినేనోఁచనైతినకట, తండ్రినెనరేదినాపాలుతల్లిపలుకు
వీనులనుజొన్పినన్నెక్క వెడఁగునకును, బలిమిమైఁగట్టిపెట్టఁగఁదలఁచెమది . 110

సీ. తలిదండ్రులాడుపల్కులకియ్యకొంటినా దొరబిడ్డపైఁజెల్మితొఱఁగవలయు
మదిలోనికోర్కె తెల్పుదునయ్యకంటినా మేరమీఱినసిగ్గునోరునొక్కు
ననుఁగునెచ్చెలులకువినిపింతునంటినా వెలిసుబ్బనోయన్న వెగడుమెండు
ఎవఁడనవలవంతనడఁగింతునంటినావలఁ జెడెనాగుట్టుబయటఁబెట్టుఁ
బిన్ననాఁటనుండివిజయసారునిమీఁద, జెలిమినలపుతీఁగెతలఁపుమడిని
బొదలఁజేసియిపుడుపురువుగొట్టెడుతఱి, కాంచిసైచు టెట్లు! కాచు టెట్లు!,, 111

ఆ. అనుచుఁదనదుడెందముననగ్గలపుఁగొంద, లంబునొందితనతలంపునెట్టు
లైనఁదీర్చుకొనుటకంకిలిలేకుండు, ననువునరయుచున్నయదనునందు. 112

సీ. తనతేజుచేజగంబునకుబంగరువన్నెగలిగించుమినుమానికంబువోలె
నిద్దంపుఁబండువెన్నెలలచేఁవనియించుదొరలేనినిండుచందురుఁడువోలెఁ
గ్రమ్మనపొగనొక్కకడఁద్రోచివెలుఁగొందుసతెనాలుకలవేల్పుసామివోలె
వలపుగుంపులనాల్గువలఁకులవెదచల్లుగొనబైనక్రొమ్మావిగున్నవోలెఁ
జెఱుకుపాలకుఁజవులనుగఱపఁజాలు, కులుకుపలుకులనలరురాచిలుకవోలెఁ
జెలువుమీఱెడుదళవాయిచిన్నబిడ్డఁ, డెల్లనెల్లనఁబూఁదోఁటకరుగుదెంచె. 113

క. అరుదెంచి చెలువపూఁజ, ప్పరముల నడయాడి; దాఁక పందిరులకడన్
దిగి నెలఁబాలు దాపిన, యరఁగులు పరికించి; యరుస మందుచు నెదుటన్.

సీ. పసుమానికములు దాపిన హొన్ను బొమ్మలను వెలలేని తన రూపు వెల్లుగాఁగ
బలు కాసిపులుఁగు గుంపుల కెల్లఁ దన పల్కు మంతు కెక్కిన మేలుబంతిగాఁగ
జడిజాలి పిట్ట వెన్నెడలకుఁ దన నడయొఱపు నేర్పెడి మేటి యొజ్జగాఁగ
గందంపు మలమీఁది కమ్మ తెమ్మెరలకుఁ దన యూర్పు చిఱుగాలి తల్లిగాఁగ
మిసిమిఁ దులకించు తొలుకరి మెఱుపనంగఁ, జికిలిచేసిన వలఁదుని చిలుకనంగఁ
దిరుగుచుండెను పగడంపుఁ దిన్నెయనఁగఁ, బూవుఁదోఁటను వెలయు సప్పోలఁతిఁ గనియె

క. కనియల్లనఁ జెంగటికిం, జని కన్నుంగవను మిగుల జాల్వాఱెడు నీ
టిని జెఱఁగునఁ దుడుచుచుని, ట్లనియెన్ డెందంపుఁ జెమ్మినంటిన కూర్మిన్. 116

సీ. "తలగాము రాయండు తారసించిన నాఁటి నెలపోల్కి నెమ్మోము పాలుపుతఁబుగఁ
బూఁదేనె నిండిన పొందమ్ములో యనఁగనుఁగవ నీరులుగ్గలుకొనఁగ
నల్లనల్లన వ్రాలు నల్లమబ్బో యనఁ జిన్ని వేనలి విడిజీరు కాడఁ
దనిగాలిఁ గదలు చక్కని పూవుఁదీవియ వడువున నెడ మేన వడఁకు గదుర
నొసలను పదాఱువన్నె పసిఁడి కరంగి, కాలువలు గట్టె నో యనఁగ డిత మయిన
చెమ్మటలు గ్రమ్మ; నీ విట్టు లుమ్మలింపఁ, గత మదేమొకో తెలుపుమా కలికిమిన్న. 117

చ. చెలువరో! యొక్క రాచబలుసింగపు గాదిలి పట్టివీవు; నీ
పలుకులకే ఱతాఱులుగఁ బల్కెడువారు వహుళక్కి; కన్నస
న్నలను మెలంగుచుందురుఱుసమ్మి చెలుల్; కత మేమి వంతకున్!
గల తెఱఁగెల్ల నాకిపుడు క్రన్ననఁ దెల్పవె; యేమలాఁతి నే. 118

చ. చెలియరో! తల్లిదండ్రులకుఁ జెప్పనికందువలైన నా దుపాం
తలకరుదెంచి; తమ్ములపుఁదావి గుబాళ్కెసదండనిచ్చి; వీ
నులనిడుచుందువట్టిలి; ననుంగుఁ జెలీ! యిపుడేమిదోసమున్.
జలిపిలిఁ దెల్పకుండుటకుఁ; జానరో! నన్నెడ సేయఁ బాడియే" 119

చ. అనవుడు రాచకూఁతు రెదయందలి కొందల మాఁగి యిట్లనున్
"విను మొక గొప్ప ముప్పొదవె; వేసట కోరిచిపిన్న నాఁటి చె
ల్మిని మది నెంచి నీవు తగు మేలొకఁ డిప్పుడొనర్చితేని ద
ప్పను దెలికాఁడ!" నాఁ జిగురుబోణికి నద్దొరబిడ్డఁ డిట్లనున్. 120

చ. అడిగినఁబొందఁగల్గుననుసున్నైననుఁగొంకకచేసిపంగ ; నీ
యడిగముబంటుచందమునసోరిమిమైననయంబుసల్పు ; ది
ట్టఁజేసనయియేనునిల్వఁగనెడంపనుఁగొందలమందనేల ? నో
పపఁతిరో ; గొను నెక్కొచిఱుపంచలఁమూఁటఁబడుదానిచాడ్పునన్. 121

చ. తడయక తెల్పు ; చేయదగుదానినిఁజేసెదఁ ; గాలుచిచ్చునన్
బడుమనికోరినంబడెదఁ ; బట్టెదసింగపుగున్ననేనియున్ ;
గడలినిదూఁకుమన్ననిదె గ్రక్కునదూఁకెదఁ ; బాపఁడేనిబ
ల్పగలనున్నమానికములంగొని తెమ్మనఁబోయి తెచ్చెదన్ ,, 122

క. అనవుడుఁ రాకన్నియమది, వనటందఁగ ద్రావిలోనవఱలెడివలపున్.
గనుఁగవ వెలిబుచ్చుచుని, ట్లనియెన్ దళవాయిబిడ్డ కారసమొదవన్. 123

క. "కలఁడొకయల్లుఁడునామా, ర్తలికాతఁడు మొఱకు ; తులువతనపుఁబనులకుం
బలియుఁడు ; కల్లరికీలు ; దొం, గలకొజ్జలు ; జూదగాఁడు ; కట్టిండిసుమీ. 124

క. పొట్టతెగఁగోసిచూచినఁ, గట్టా ! యక్కరముసున్న ; గడితప్పనిక్కైవన్
బెట్టివెదకించినను బొడ, కట్టడసుంతైనఁజెలివిగాదిలిసకుఁడా ! 125

సీ. ఇనుపగజ్జెలతల్లిమెలమిఁజిందులుద్రొక్కు వెడఁదయౌ నెమ్మోమునడుమనెప్పుడు
అగ్గిగుంపంబులనెగ్గులాడెడుకన్నుఁగవచంద్రనిప్పుకల్ గ్రక్కుచుండుఁ
బెనుతాడిచందానఁబెరిగిననెమ్మేనుపూచినబూరుగుపోల్కిఁదనరుఁ
జిట్టిపెంద్రుకలొప్పుసిరమునుబొడగన్న బూతాలఁజెనుబుద్ధిపాపమఁ
బాయమారయనలువదిపైనిరెండు, కాల్చిపరికించిననులేదుకనికరంబు
కోడిగంబాడుగొనములఁగొంపమన్కి, పడవిమెగనైనమంచిదాచెపుగుకన్న 126

ఆ. పేరుచంద్రవర్మ ; పెద్దలుచీమకై, వడిగడించినట్టిపైకమెల్ల
వెలవెలందుకలవువెచ్చించిజోగియై, కూడులేకయిప్పుడుకుందుచుండె. 127

చ. మడుఁగునుబోలువంగసముమైలయొనర్చి ; కొలంబువాకిలోఁ
గడుతలవంపులంబడి ; చొకాటపుఁగిరతివీటిపుచ్చి ; యె
ద్దడివెతఁగన్నవారలనుదప్పకవేఁడుచుఁ ; బ్రొద్దుటెట్టులో
కడపుచునున్నవాఁడతఁడుగాటపువెవ్వగనానగంపరై. 128

ఆ. వానిఁదెచ్చియొక్కమానిసిఁగావించి, పేర్మినన్నెసంగిపెండ్లిచేసి
యతనిపేరఁబుసమినంతయుఁదానేల, దలఁచెనవతిశక్తిచంద్రికసప. 129

వ. ఇట్లు తలఁచి నిన్న నాచెన్నఁటింబిలిపించి యెన్నెన్నియో రాచిన్నెలు తిన్నపఱిచి
నాకన్న తండ్రియగుమన్నఁ జేఁడుతనపోఁగునందగులుకొనినవాఁడగుటం జేసియాతని
చెంతకుంగొంపోయి యాకట్టెఁడింగట్టెదుట నిలుచునట్లు కట్టొనరించి జగజెట్టియని
యు; జెట్టిదప్పుఁజివ్వాల నెట్టెఁడులనైనఁ బొట్టక్రొవ్వుమట్టుపెట్టిచాపకట్టుగాఁబడఁ
గొట్టఁజాలినదిట్టయనియుఁ; బుట్టని బొట్టెయలకుఁ బేళ్లువెట్టి; చీఁకునకుఁ జేఁగఘటించి;
గోరంతలుకొండంతలుచేసి; మాటల తేటలఁబందిళ్లువెట్టి; నోరఱుగ నేమేమియో
నూఁత చెవికెగఁబోసి యాముదుసలి బకుగుమీఁద మిక్కుటపుటక్కుటికము నెక్కొ
నంజేసెనంత. 130

సీ. గట్టుమ్రాఁకికి నీసకంబు వెట్టినయట్లు గుడిసెకు మేల్కట్టు గూర్చినట్లు
బొండుమల్లెసరంబు బోడికినిడినట్లు కాకిముక్కునఁ గెంపు గట్టినట్లు
మసిగుడ్డలో పలమానికంబిడినట్లు సలుగు మేననుగందమలఁదినట్లు
వెండిపళ్లముఁ దెచ్చి వేఁపిపైనిడినట్లు ముదుకచీరను జరీయదికినట్లు
పిల్లిసిరమున బలుదివ్వెపెట్టినట్లు, తండ్రి నామాఱుతల్లిబోదనల నమ్మి
పరువుమాలినయాచంద్రవర్మకిపుడు, కట్టిపెట్టఁదలంచెసంగాతకాఁడ! 131

గీ. ఆలివలఁజిక్కియున్న నాయనుఁగుఁదండ్రి, కిదితగదటంచు నుడువువారెవరు! నేనె
నుడువఁదొరఁకొన్న నోఁదనవసఁతిపలుకె, పాటిసేయును గాని నామాటవినఁడు. 132

ఉ. కావుననట్టిబెట్టిదపుఁగాఱియపుట్టకమున్న నాదు మేల్
త్రోవను నీకుఁ దెల్పఁదగుతొయ్యలులెవ్వరులేమిఁ జేసి నే
నే వినిపింపఁగావలసె; నిక్కము డాఁపఁగ నేల? నీపయిన్
నావలపెల్లఁ జిక్కె; నిఁక నన్నుఁ బమిందరిఁ జేర్చి ప్రోవవే. 133

సీ. చెలిమిఁ గాఁపవు నీవ; చెలిమికత్తియ వీవ; వెలలేని నాపాలి వేల్పవీవ;
యాటపాటములఁ దీర్చునట్టి సామివి నీవ; దొరలేని యనుఁగు బందుగుఁడవీవ;
యెలమి కన్గల్వలకిమ్చు క్రొన్నెలవీవ; తలఁపుఁదమ్మికి వేఁడివెలుఁగు నీవ;
పెనుకోర్కెలనొసంగు పెట్టుఁజెట్టవు నీవ; బలుపున్నియంపు సామివీవ;
యెల్లజగములు నీవ; నాయుల్లమీవ, వెలియు నుఱు నీవ యెదఁగల్గు వేడ్కనీవ
పలుపలుకులేల? నమ్ము నాబ్రతుకు నీవ, మదిముసుఁగువెట్టనేల? నామరుఁడవీవ. 134

క. నినుఁగానియట్టులుండిన, ననుఁగమ్మని చేరఁదిగిచి నాకష్టగండ్లె
ల్లను బాపువారలెవ్వరొ, వినిపింపవె నాదుపాలి విరివింటిదొరా! 135

చ. ధరమున నిల్చి యుత్తరను ద్రుంచి; యొకల్ దిగనాడి నీదుతం
డ్రి రహింని నాదు తండ్రికిని డెన్మయి; నీవును నన్ను నేఁమన
వ్యారివిలు కానిఁ దోలి; మెయి వేమొసఁగంగడె; యట్టు కానిచో
వెరవిఁక లేదుసూ; మరుని వేఁడిమి వాపికొనంగ నెచ్చెలీ! 136

ఉ. చిన్నటనాఁటనుండి మన చేసిన నేస్తపుబల్మి నిట్లు సి
గ్గన్న దిమాని; తెంపు మెయి నాడిన మాట మఱొక్క మాడ్కిఁ గా
నెన్నఁగ బోఁకు మీ యెడఁద; నీయెలపాయమడెల్ల నీకు నే
జన్నియపట్టి తిన్మరుఁడె సాకిరి మాటలు వేయు నేటికిన్ 137

ఉ. ఇందులకీవు వెంబడక యిట్టటులాడితి వేని దేఁకువన్
బొందియనిప్పజేక టికపూవిలుదాలు పుపాలు చేసి; నీ
పొందును బొందుదారినిఁక ముందటి బాములనైనఁ గాంచి; నా
డెందములోఁ స కొందలము డిందని నుందమిఁ గేలువట్టెదన్.,, 139

.అ అనుడు విజయసారుఁ డబ్బురమందుచుఁ, బొలఁతి తెగువ మదిని బొగడి; యామె
వలపుతీఁగ గట్టి పరికింపఁదలపోసి, యిట్టులనియెఁ గూర్మి యుట్టిపడఁగ 139

ఉ." వింటిమిఁ నేఁడు నీవలన వింతలు క్రొత్తలు; చాలుఁ జాలు వా
ల్గంటిరో! రిత్త నెంజిలిఁ గలంగుట పాడియె తెల్విమాలినీ
వంటివలంతి; యింటఁగలవాసిని వీసర పుచ్చి మేటిరా
దంటలు పల్వురుండఁగను దాడను జేర్తురె పేద నొక్కనిన్? 140

ఉ. సింగపుఁగన్నియం గొనఁగ సింగపు రాయనికొప్పఁగాక యే
నుంగున కెట్టులొప్పెదు ననుంగుఁ జెలీ! మదిబీఱువాఱుటన్
వెంగలి పౌచుఁ దోఁచినది వేమఱు నాడుచునుంటి వంతలోఁ
నంగడమట్టు నేతలఁ పునంగలకోరిక లెల్లఁ? దొయ్యలీ! 141

సీ. అలరు క్రొంబూవుతావులఁ జల్లు చెవ్వాని యసమును జగములనలమి కొనియె
మలవిల్తు కంటిమంటలనవ్వు చెవ్వాని దినుసు మీఱితి నతేజు డెసలఁ గ్రమ్మె
గలనమాఱ్తు రకుత్తి కలఁ ద్రెంచు చెవ్వాని వాలు మేల్ డాలునఁ గ్రాలుచుండెఁ
గనువిప్పు దొరఁ గోడిగం బాడు చెవ్వాని యొడమిని ర్వేదల నోము చుండె
నట్టి నెఱరాచజాబిలి కనుఁగుఁబట్టి, వకటకట! పోలుపొందెఱుంగక కరంబు
పేదతనమున వెతలొందు వెడఁగు నన్నుఁ, గేలుపట్టిన నీకేమి మేలుగలుగు? 142

సీ. నీయయ్యకొలువులో నెలఁతలతలమానికమ్మ రమ్మను పెంపుకమ్మ వోవ
నిలువేల్పుగా నిన్ను నెంచి కొల్చుచునున్న చెలిమిబోటుల మోముచిన్నవోవ
నెల్లవారలు నిన్ను నేలికకఱచేతి నిమ్మపండను మాటనీటఁ గలయఁ
గసరెఱుంగని నీదు కడిఁదివంగసమను మదుఁగు పుట్టమునకు మైలసోఁక
బంధుగులలోనఁ బలవంపు గ్రందుకొనఁగఁ, బదుగురను గాంచినవ్వి చెప్పటలు గొట్ట
సూడులందఱు వ్రేలెత్తి చూపనకట!, పేదనుఁ బెండ్లియాడిన లేదు మేలు. 143

ఆ. చమురులేని దివియచందానఁ జక్కఁగా, నీకు నాకుఁ జెలిమి నివ్వటిలదు
నీటఁ గంచరములు నేలఁ గలంబులు, నడుచు టరిదిగాదె పడఁతిమిన్న. 144

చ. ఎనమతిలేని నెయ్యమున కెద్దడి తాఁ బగవానికైవడిన్
వనటలఁ బెట్టి; నిల్కడను బాపి; చిరాకును బెంచి; నెమ్మదిన్
దనరెడు తేఁకువం దఱిమి; తాలిమిఁ దూలిచి; దానితావునన్
గినుకను నిల్పుఁ; బిమ్మటను గీడులు పెక్కొదవున్ వెలందిరో! 145

చ॥ వగలకుఁ గాపురంబు; పగవారలఁ దాఁగలిపింపఁ దోడు; బం
దుగులకుఁ గిన్క; నేస్తులకుఁ దోడ్వడ లేనికడిందివంత; యా
ల్మగలకుఁ గల్గు పెన్మరులు మాపెడు బెబ్బులి; తెల్విదివ్వె పె
ట్టగ నొనరించు తెమ్మెర గదా నిజు పేదఱికంబు పైదలీ! 146

సీ. కలమాటనుడివినఁ గల్లగా నెంతురు చెలికాండ్రు పిలిచినఁ బలుకకుండ్రు
తనవారిలోపలఁ దలవంపు తలకూడు నిల్లాలు మాఱుమోమిడును గినుకఁ
గడగండ్లు విడువక కాపురం బొనరించు మేలుగోనంబు లే మెఱయకుండు
నొరులు చేసిన తప్పు లొక్కటఁ దలఁబడుఁ జెడుగొనంబులు వచ్చి చేరు నెఁపద
నాఁకటికి నడ్డుపడువారు; చీఁకటికిని, దోడుపడువార లేవంక దొరకకుండ్రు
గొప్పవారలకడ కేగఁ గొంకు వొడము, లేమి కెనయగు వెతమఱి లేదు పుడమి 714

క. తలిదండ్రుల ప్రేముడికిన్, వెలియై నాబోఁటికిఁ టిక్కి పేదను దమిఁ బెం
డిలియాడియక్కటక్కట!, పొలఁతీ! నీ వేమి మేలు పొందెదో చెపుమా 148

గీ. ముందుగా లేవడిని వెతలొందిపిదప, సిరులవలన సుగములఁ జెందవచ్చుఁ
గాని ముందుగఁ గలుములఁ గాంచిపిదపఁ, బేదఱిక మొందు టెంతయు వెక్కసంబు 149

గీ. కానని వెత్తితలఁపులు కట్టిపెట్టి, బలిమిఁ గలుములఁ జెలఁగు రానెలకొమారు
నెక్కునని నీకు నచ్చిన దక్కనిదొర, వెలఁదిరో! కేలు పట్టుమా వేక్కు,, ననుడు 150

సీ. వేఁగిన తఱిని వెల్వెలవాఱు నెలమాడ్కి నును మోమున నువిన్నఁబసము దనరఁ
దమ్ములఁ గ్రొందేనె త్రావి వెల్వడు తేంట్లకరణిఁ గాటుక నీరు కనుల జాఱ
వలపుగుబ్బలిమీఁది వడగాలి వడువునఁ గ్రొళ్లనిట్టూరుపులు చెలఁగ
వెన్నెల జూని పైకొన్న చీఁకటులన మోమున నెఱికురుల్ ముసురుకొనఁగఁ
దెమ్మెరవడంకు విరజాజితీఁగ పోల్కిఁ, గదలికలు బంగరపు మేనఁ గనలుకొనఁగఁ
బులుకుపులుకున వళవాఱు సుతఁ గాంచి, యీతెఱంగున నక్కొమ్మ యిట్టులనియె 151

క. "తొలకరి మెఱుపుం దీవల, వలెఁ గలుములు నిముసమునన వచ్చుం బోవుం
జెలికాఁడ! వానిఁ దిరమని, తలఁచుటకన్నను వెడఁగుఁదనమున్నదియే 152

గీ. తులువకే నమ్మంచియదనునఁ గలుగు సిరులు, కానితఱి మంచివారికేఁ గలుగకుండుఁ
గలిమి కుప్పొంగి; లేమికిఁ గలఁత నొందఁ, దగదటందురు చదువరుల్ జగమునందు! 153

చ. కొలఁకుల దోఁవఁ జూపుఁ; జెడుకోరిక లన్నదిఁ జొన్పు; నిచ్చలి
చ్చలు గరువంబు రేఁపుఁ; గొనసాగఁగనీయక బత్తి మాపుఁ; బె
ద్దలయెడ నమ్మకంబుఁ గడుదవ్వుగఁ జోపు; నెనంపఁ బున్నె పు
న్వలనికిఁ బాపుఁ; గల్మి చెలివాఁడ మగంటిమిఁ జూపి నెయ్యుఁడా!

చ. కనుఁగవ కింపుగాని దురఁ గల్గఁగనీయదు; పెంచు నాసలన్;
గనుపడనీదు పెద్దలను; గల్లఁకిల్లొనరించు నెమ్మదిం;
బొనరుచు లేని గ్రుడ్డితనమున్ జెవుడున్మెయిదారికకటా!
విను సిరిచాన కర్జములు వింతలుగా వెయనుంగు నెయ్యుఁడా! 155

ఉత్సాహ. తెలివిమాలినట్టివానిఁ దెల్విగల్గువానిగాఁ
గొలము లేనివాని మంచికొలము గల్గువానిగా
బలిమి లేనివాని గొప్పబల్మిగల్గువానిగాఁ
గలిమి చేడె సల్పుచుండుఁ గాదె చిట్టకంబుగాన్ 166

చ. వెలచిగురాకుఁ బోఁడి వలె వెక్కసపుం బలుబూటకంబులన్
జలిపి కడింది కొంపలపు సంద్రమునం బడవైచిపోవునీ
కలిమి వెలందుక న్సతము గా నెఱనమ్మెడు వానికన్న పె
గలియొకఁడుండునా? పుడమిఁ గట్టిగ నారసి చూడుమా మదిన్ 157

ఆ. సిరులు హెచ్చె నేనిఁ జిక్కులు హెచ్చును, సిరులు హెచ్చకున్నఁ జిక్కుసున్న
సిరులు గలిగియుంటె సేమంబొ! లేకుంటె, సేమమో? తలంపు చెలిమికాఁడ!" 158

క. అనిపలికి “సంగడీఁడా, విను” మనిమఱియిట్టులనియెఁ “జేవతికముసం
దునుమానుసులకునరసినఁ, గనుపట్టుంగొన్నికొన్నిగడితపుసుకముల్ 159

సీ. బలితంపులోనిదాయలపెంపునడగించుఁగడుపున్నియపుదారి గానిపించు
దయ్యాంబునడయంబుఁదలఁపగట్టొనరించునెనలేనికనికరంబెడఁదనించు
దుడుసుపల్కులునాల్కతుదఁజేర్పనదలించునోర్మిఁగగ్గెడుమేల్మిసుగ్గడించు
గడువంపుబలుబూచిఁగడలకుమఱలించుఁదెలిసినవారిపొంతలకుఁబంచు
విందులందుమిగుల పేకిమి వెలయించుఁ, దలఁపునకునుజాలఁదనివిఁబెంచు
సేవగింపఁదగునెలేవడిమాకిన్ని, సుగములొసఁగుచుండజగమగండ! 160

ఆ. మగలవెంటనేగిమగువలూడిగములఁ, జలిపిమిగులసంతసంబుఁగూర్చి
గరితతనమునెల్లఁగాన్పించినెగడుట. పేదతనమునందుఁగాదెసకుఁడ! 161

సీ. పరఁటిపుట్టుగునిరాబారికాల్గంటిక్రొత్తడితనంబడరెనెద్దడినకాదె
బొంకెఱుంగని తేనిముద్దుటిల్లాలిక్రొత్తడితనంబడరెనెద్దడినకాదె
వరుసతేరుల తేనిపట్టివాల్గంటిక్రొత్తడితనంబడరెనెద్దడినకాదె
నలుఁడనురారాచతలకట్టునెలఁతక్రొత్తడితనంబడరెనెద్దడినకాదె
పాండుఁబనెదుతేనిపట్లనెలంతక్రొ, త్తడితనంబు పేదతనమునంద
కాదెయడరెనట్లుకావునలేవడిఁ, జెలిమిచెడునటంచుఁదలఁపవలదు 162

క. బలువిడినెద్దడియనుతె, క్కలికాఁడొకతఱినిజెలిమికలిమినిదాడోం
గిలెనేనిమరుఁడుమనకు, న్గెలుపొసఁగంగలఁడువానిగీటడఁచివేసన్ 163

ఆ. చిన్ననాఁటనుండికన్నారనీగొనం, బులనుగాంచివలచిమున్నెనాదు
మదిమొసంగియుంటి; మఱియిప్పుడీయొడల్, గూడనొసఁగుదానఁగొనవెయనుఁగ

గీ. మరులనువరాలగనిమనమదులయంద, పాదుకొనియుండఁబేదలమాదుమెట్లు?
నీవుకాపురమనియెడినేలనేలు, నొడయఁడవుకమ్మరాణినైయుందునేను 165

సీ. నిక్కంబుదప్పనినేల తేఁడవునీవయతనియాలగుచంద్రమతినినేన
పదితేర్లయెకిమీనిమొదటికందువవీవచాలు పేరింటిప్రోయాలనేన
మిన్నేఱుతలఁదాల్చుమేటిదేవరవీవగట్టులదొరముద్దుపట్టినేన
వికివింటిదొరఁగన్నవేల్పుసామివినీవపాలేటిగారాబుపట్టినేన
చిలుకతత్తడినెక్కెడుజియ్యవీవ, యతనికింగడుఁగూర్చెడురతినినేన
యనితలంచుచునెమ్మదిఁదనివిపొంది, కాపురముచేసికొందమక్కఱలుదీఱ 166

చ. తనచెలిమాటతండ్రిజవదాటకయుండుట; మాఱుపల్కిన
న్ఘనయముఁజంద్రవర్మ యనునాతనికీయఁదలంచుచుంటయున్;
గనినసెలంతవోవుటయుఁ; గాంచియెదందిగుల్ద్రొక్కికొంటిని
న్గనుగొని; దయ్యమున్నిటికిఁగన్పతిచెన్నినదంచుఁబొంగితిన్. 168

గీ. అట్టియలుకేనినావలనడవిపాలు, సేయకేలుము; తమినీదుచెట్టవట్టి
నేనుపహరానియిడుమలేనీకుఁగాను, బొందుదాననుసంతోసముగనుసఖుఁడ !,, 167

ఆ. అనుడువిజయసారుఁడాయింతికిట్లనుఁ, "జిచ్చులేకమంటమచ్చరేఁడు
నీదుతండ్రివినిననేరేదియప్పుడ; వెడలనడఁచునన్నువీటినుండి 769

గీ. పొలఁతిరో! నిన్ను నొకరాచబొబ్బ మెకవు, గున్నకీయంగఁదలఁచుచున్నతండ్రి
చెవులకొకకూటిపేదనుజెట్టవట్టి, నట్టిమాటలుసూదులైయడగకున్నె 170

గీ. అగ్గికినిగాలితోసటరైనయట్లు, తండ్రికినుకనునీమాఱుతల్లి రేఁప
నెపలుతెలియకయతఁడెట్టిచెడుగొనర్పఁ, డెనువసేయఁడు? తెల్పుమా తెఱవమిన్న

గీ. చెలియ! యెత్తువారిచేతిబిడ్డఁడునీ, కన్నతండ్రి; యతనికతలునీకు
నాకువింతలటవె; నాతిరో! యిదివిన్న, మండిపడుచుమనలఁజెంపకున్నె 172

గీ. కుడిచికూర్చుంపఁజాలకగొడవయొకటి, మీఁదనిడుకొనుటెంతయుమేలుగాదు
కాననీజతనములింకకట్టిపెట్టి, మంచితెరువునుబట్టుమామగువ! ,, యనుడు 173

సీ. కలికికొప్పననొప్పకన్నెగేదఁగులతో విరజాజిపూఁదావివియ్యమంద
నెమ్మోముపైనిద్దెనెలవంకబొట్టుతో జింకపొక్కిలిచాలఁజెలిమిసలుపఁ
బరువంపుజలువకప్పురముతోఁబమలంపువలపులుగోడిగంబులనొనర్ప
నలుతనుదాల్చినయాణిముత్తెములతో మానికంపుసరాలుమాఱుమలయఁ
బలుమెఱుంగులుచిఱునవ్వుగలసిపొలయ, ముక్కుముంగరకెమ్మోవిముద్దులాడ
విజయసారునకిట్లనువెలఁదిమిన్న, పలుకుపలుకునఁదేనియలొలుకుచిందు 174

చ. "అలుకనునాదుతండ్రినినునక్కటికంబుతొరంగిపొమ్మనన్
జెలువుఁడ! వెంటవచ్చెదను; జెందెద నేనుబాలికత్తెనై
యలజడులైననుం సుగములైననుహాళినినిన్నుఁగూడి; నీ
కెలమినిగూర్చుచుండెదనుసిక్కటులొక్కటచుట్టుముట్టినన్ 175

చ. ఒకలనువంచిపాటుపడియోరిమిమైఁబగలెల్ల; మాపులన్
బవలికతీఱుచుంగ్రిడిపమ్మినవేడుకనున్నమట్టుకే

కుసుమము; నెట్టిచిక్కులకుఁ గొంకక సైచుచు; నాఁకటింపసోం
పసరఁగనుందమాల్మిగలహాళియిదేయని మెచ్చునందఱున్ 176

ఉ. కూరిమినీ వెలందియడుగుల్ దమి నొత్తుచు; నీదు నెమ్మదిం
జేరినవంతలం దొలఁచి; సేగులు నాబలు ముండ్లనన్నిటిన్
నేరుపుమీఱఁ జెంపఁగ నెనిక్కుప్రఁ గాపురపున్నగంబుల
య్యారె! యిదే యటంచు మది నారసమందఁగ వచ్చు నత్తఱిన్ 177

చ. మనకిలు నేలుపొ చిలుకమావు వజీరుని మెట్టదమ్ములే
యనయము నమ్మి కాప్రరము హాళి నొనర్చుచుఁ; గల్మి పెంపు సం
గనులను గానకుండు పలుగాకుల సుద్దుల నెంచి నవ్వుచున్ ;
దనివిని బొందిప్రొద్దులను దాలిమిఁ బుత్త్రమనుంగు నెచ్చెలీ! 178

ఆ. ఇడుములనిఁ గుడువపడుచు నేలను గల్గు, చెడుగు వేడుకలను విడిచి కలిమి
చెలువవలనఁ గలుగు సిలుగులఁ దలపోసి కొనుచుఁ బ్రొద్దుపుచ్చుకొందమఁనగ! 179

క. మరల నెడఁబడియఁ జెలిమిచ, మరునను నెక్కొనఁగఁ జేసి మొగ్గలమగుపె
న్నొరగుల ననిరులనన్నిటిఁ, దొరఁగింపఁగ వచ్చు" ననుడు దొరబిడ్డఁ డనున్ 180

ఆ. "లేమ! లేమి నేమి లేమిని హెచ్చఁజి, రాకు; దానివలన పీఁక చెడును
పీఁక చెడినయంత వేదురు ముదిరిని, న్నెమనందు నెక్కొరుయెఱుఁగరాదు 181

గీ. అట్టి మొదసవ్ర సైరణయడఁచి ప్రచ్చి, యిపుడు చేసిన కర్జంబు నపుడు తలఁచి
వనట నొందఁగవలసివచ్చును నెలంత, కాన నాపల్కు నిని తెంపు మానుము" మనుడు

సీ. సుష్టంపు నానఁ జెక్కుటద్దంపు దోయి పైఁ జిఱునవ్వు వెన్నెలల్ జిగులునింప
వల చేని తూపుల గెలుచు వాల్జూపులకొనలు క్రొమ్మించులఁ గ్రుమ్మరింపఁ
బసమించు నెమ్మోవి వలపు లెల్లెసఁ గ్రమ్మి కోనను గందంపుఁ గోనసలుప
విరజాజి నెత్తావి వెదచల్లు నెఱికురుల్ తేఁటిజోటుల జోలపాటపాడ
ముంగర మెఱుంగుఁ జిగురు కెమ్మోవి రంగుఁ, గలసి యొండొంటితో దనుజెలిమి సేయ
నక్కళావతి దళవాయి యనుఁగు సిసుఁగుఁ; గాంచి యిట్లను నెయ్యంబు గడలుకొనఁగ

సీ. "చిన్నారి యడుగులఁ జిఱుగజ్జియలు మ్రోయ నేనుంగునడకల నేగుదెంచి
కమ్మని మైతావి కమలకులయంగ నల్లనల్లనఁ బైఁటనలవరించి
కరువలిఁగపలు చక్కనిమల్లెపూఁదీవ చెలువునఁ బజ్జలఁ జేరినిలిచి
కన్నుఁగొనకఁ జెల్లికత్తియబొదిలిన నవ్వుపాలయంగఁడీయనిపలుకుపలికి

నీకుఁ గలిగిన యట్టి చిరాకు నడఁచి, యలుకవోఁ గార్చి యోదిమి గలుగఁ జేసి
సుగములో నుఁగూర్పఁ దగినట్టి మనువయోర్తు, బాపటగ నుండవలదయప్పట్టునందు.

క. ఎద్దడిఁ గలిగె శుభవనటుల, గ్రద్దనఁ గడవంగఁ బెట్టఁగా నేర్పు మెయిన్
సుద్దులను దెల్పి నీమది, దిద్దందగు విందు లేక తెలుఁ గెట్లు పడున్. 185

గీ. కూటికిని బేదవైనను గోలమునందు, నీవు సుంతైనఁ బేదవు కావు; కానఁ
గనికరంబున నీ పాటి చను వొసంగి, పున్నియము కట్టుకొనఁగదే వన్నెకాఁడ!” 186

ఆ. అనుడు విజయసారఁ డలఁతిన వ్యొక్కింత, కన్నదమ్ములందు గడలుకొనఁగ
నిట్టులనియె రాచబొట్టియఁ బోడగని, తలపులోని నలపు వెలివిరియఁగ. 287

చ. “నెంతరో! నీ చదింగలుగు నిక్కపు మారయఁగోరి; యింతగాఁ
బలికితి గాక; నీపయిని బాళిని పీడిమనంగ నేర్తునే
తలఁపుల రెంటి నొక్కటిగఁ దా నొనరించెను మున్నె నన్నెపూ
విలుతుఁడు; జంపు సేయకిఁక వేయుడిగంబున కానవెట్టవే” 188

వ. అనుచు నయ్యింతియు నింతంతనరాని సంతసంపు వేలుప్రజాలున నోలలాడియప్పుడ
వాలుబుడుత నిచు చెవియొఱఁగకుండ విరివిలు దొరయొజ్జగా నలపుటేకల వెలగాఁ
బెండ్లియాడె. 189

ఉ. కోరిక లీసడించి పెనుకోనల బత్తి నిజల్పు మేల్నిరా
చారుల యుల్లముం దెపుడు పాయక నిల్చెడి మేటి వేలుపా!
తోరపుఁ గిన్క మీఱఁగను దుంతహుమ దారఁ ద్రుంచి; బాసవాల్
కూరిమి కజ్జ కున్నగముఁ గూర్చిన వేలుపు వాఁక తాలుపా. 190

క. సగమున్నన్ సిగమిన్నన్, సెగకన్నం గలిగినట్టి జేజేరాయా!
తిగకొటికలరా కాసుల, పొగరడచిన దిట్ట! వేలుపుల తలకట్టా! 191

క. నెలపాగ్రిద్దును నేలయునిం, గలమును గేస్తుండు నీరుగాడు పుమినురూ
పులుగాఁ గలయొడయఁడ! మరుఁ, బొలియించిన పోరిడ! కడిఁదిబూచుల ఱేఁడా!

గద్యము. ఇది శ్రీమదాపస్తంబసూత్ర కౌశికసగోత్రపవిత్ర జయంతికులకలశార్ణవ రాకా
కైరవమిత్త్ర భావనారాయణపౌత్త్ర రామనార్యపుత్త్రి వేంకమాంబా గర్భశుక్తిముక్తా
ఫల శ్రీమదాకుండి వ్యాసమూర్తి దేశికపదసేవాపరాయణ భావనారాయణ ప్రణీతం
బయిన కళావతీపరిణయంబను శుద్ధాంధ్రప్రబంధంబునందుఁ బ్రథమాశ్వాసము.

శ్రీభీమలింగార్పణమస్తు.

శ్రీరస్తు.

శ్రీభీమలింగాయనమః

కళావతీపరిణయము.

శుద్ధాంధ్రము.

ద్వితీయాశ్వాసము.

క. సిరులొసఁగఁ గడువలినుబ్బలి, దొరబొట్టియఁగూడి వేల్పుదొరయుంగఱిదే
వరయుంగొలువఁగనలరెడు, సరిమీఱిన తోఁడ! వంతసంద్రపుటోడా! 1

వ. అటమీఁది కతతెఱంగాలకింపుఁడు. 2

ఆ. అట్లు పెండ్లియాడి యలరునుదావియుఁ, బలెనుగలసి మెలసిపలుసుకములఁ
గాంచుచాలుమగలుకాపురంబొనరించు, చుండిరెదలవేడ్క నిండఁ గొనఁగ. 3

సీ. ఒకనాఁడు తేనియలొల్కుకఁడీయనిముద్దుపలుకులనలరించుఁజెలిమికాని
యొకనాఁడుమిగులవేడుకమీఱవీణియమీటిమెప్పించుననీటుకాని
యొకనాఁడుబలుచవులూరఁగూరిచికబ్బమునబలే! యనిపించుననువుకాని
యొకనాఁడుచిత్తరువుసుఱువోసినయట్లువ్రాసిహాళిఁదనర్చువలపుకాని
యొక్కనాఁడర్మిలిమొదవ నెక్కొనంగ, విరివిలువజీరుపొత్తంబువిప్పిచదివి
వింతపడునట్లొనర్చునవేడ్కకాని, రాచచాఱలమెగపుగారాబుపట్టి. 4

గీ. అంతఁగొన్నాళ్ళకాతేనియనుఁగుమగువ, వారియెనలేనికూరిమివలనఁగొంత
డెందమునసందియంబునుబొంది; దాని, కలతెఱంగారయఁగదాడికాండ్రననిచె. 5

ఆ. అనుపవారుపోయి యయ్యాలుమగలకుఁ, గలిగినట్టికన్నెకలువుమరులు
పొలఁకువలును; వారిపోకలులెస్సగా, నెఱిఁగివచ్చిరాణికిట్టులనిరి. 6

గీ. "తల్లిరో! నీవుతలఁచినతలఁపునకును, వేఱువితమేలకలుగును? విజయసారు
నక్కళావతికేల్వట్టెనిక్కువముగఁ, గాంచివచ్చితిమమ్మమాకన్నులారఁ. 7

సీ. విసజాఱుకొజ్జంగివిరులదండలతోడఁదనఁబొటుగల్గునెన్నడలతోడ
వీడితావులనీనువింతవేసలితోడఁ గడుబసలినయట్టియొసలితోడ
సొగసియుసొగయనిసొలపుచూపులతోడనీటులుగులుకుజాఱైఁటతోడ
జిగిమించుకెమ్మోవిచిగురుకెంపులతోడనిడుదకన్నులఁదేఱునిదురతోడ

మొన్న సద్దు రేయిఁ బూఁబోదను విడిచి, వచ్చుచున్నట్టి తమక శావతిని మేము
కాంచి వచ్చితి మమ్మ యొకలికి మిన్న, నమ్ము నిక్కము నీ హాజ్జ దమ్మలాన. 8

గీ. అప్పొదను వారు చెల్మి మైనలరుచుండి, మాటలాడెడు తఱి నినీ మాఱు నిసుఁగు
విజయసారునిఁ బొడగని వింగడముగఁ, బలికిన తెఱంగు వినవమ్మ పసఁతిమిన్న ? 9

సీ. "వెలిఁబాలు కడుపున విసముగల్గు పనంటి బలుపిల్లు గప్పిన పాడు నూయి
మేఁకపన్నియఁ బూని మెలఁగుచార్త మెకంబు తలగడ మరువున దాఁగు త్రాఁచు
చెప్పులలో పలఁ జేరిన పొట్టియ చిన్నిపూఁదేనె పూసిన కటారి
మగువ రూపును దాల్చి మసలెడు రాకాసి కప్పయెలుంగు సన్న గాలు చిలువ
నీటఁ జాడఁ దీయు నేర్పరి ! పుట్టని, బొట్టియలకుఁ బేళ్లు వెట్టు జంత
మాఱుతల్లి ; యా మెమనకందు వెటిఁగిన1 మిగుల సేగి వ్రుకము సొగసు కాఁడ ! 10

ఆ. కానమరులు వెలికిఁ గాన్పింపకుండఁగ, మెలఁగుచుండ మెలమిమిత్రదాసు
మనకు నడుమ కమ్మలకు జేరవైచును, జెలిమియిరువురందుఁ గలిగియుంట. 11

సీ. ఎపుడైన తఁడు గాన్పింపకుండిన వారి పేరి చేజాబులం దెవపుసుమ్మ
చనువుగా నెవ్వరైనను మాటలాడిన మదిలోని గుట్టు తెల్పెదవుసుమ్మ
కను వేదురెత్తి నేనని నాదు పేర నే చెలిమిన్న నైనఁ బిల్చెదవుసుమ్మ
దారి తప్పి మఱొక్క దారిని నేనున్న గీ మెన్నఁడైన ద్రొక్కెదవుసుమ్మ
తుంటవిల్తునికాఁక లందూలి తూలి, కరము బడలిక నెక్కొంతకన్న వోడప్పి
వదనన న్నెంచి కలువరించెదవుసుమ్మ, పదునురుంపఁగ దమ్మి నిజూచెదవుసుమ్మ 12

క. మన పెండిలి కతనీయెడఁ, దన నాయుల్లంబునం దవతక్కుమఱొక చో
టను సుప్పసుండునట్టు, పొనరింప వెపుడమి మెలఁగ పూవిలుకాఁడా ! 13

క. తఱియరసి నాదు తండ్రికి, నెఱిఁగించెద నంతదనుక నెవ్వితమున నో
మఱుకువను సైచి ప్రొద్దులఁ, గొఱయొదవక యుండఁగడపికొనుమూ సకుఁడా ! " 14

క. అని పలికి విజయసారుని, వెను వెంటం దోడికొనుచు వెడలె నెచోటికో
కనుఁగొంటి మొక్కపొదమరు, గున నించుక నిల్చి వారి తూరిమి పెంపున్." 15

గీ. అనుడు దేవేరి మదినికట్టలుక గలిగి, యుండియును దాని బయలికి నుబుకనీక
తలఁపునన సల్పికొని పసపనములాసఁగి, దాడికాఁడకు సెలవిచ్చి తలఁచె నిట్లు. 16

ఉ. "అద్దిర ! దీనిగుం డెదిటవంత టితండ్రిని వక్కు నేసి ; నే
నెట్టన గాపు గా నిడిన యుమ్మలఁ గెంగి నరించి యుక్కి కా !

ముద్దులమూటఁగట్టుకొనపొంకపుజవ్వనిమొక్కి పేదకున్
మద్దియదారవోసినటె ముందును వెన్కయుఁ గానకింతయున్. 17

సీ. అల్లిబిల్లిగ నిర్వురాటలాడెడునాఁడె తప్పనినేనొక్కి చెప్పనైతిఁ
జదువులు నేర్పింపమనదనుననిదికడుఁ జెడుగని చెలితోను డువనైతిఁ
బూఁదోఁటకిరువురుఁబోయెదుతఱినైననడ్డగించుబోణినిమందలించనైతి
దోటలేని చెల్మివీధులవెంటఁదంటుగా, వెడలమాన్పింపఁగఁగడఁగనైతి
నకట! నామాటకింగ కాలంతరైన, నెదురుపల్కనిముగుదతా నింతలోనె
యింత తెగువయొనర్చునంచెఱుఁగనైతిఁ, దలఁపనేనొండు; తలఁచెనుదయ్యమొండు.

చ. అలుకొకయింతలేక ననునక్కట! వాకొనరానికాఱులం
బలుకఁ దెగించెనట్టె; తనపాట్లుదలంపక పేదనొక్కనిన్
జెలిమిని గేలుపట్టెనటె చెప్పకయెవ్వరితోడ; నింక నేఁ
గలఁతలు వెట్టుకున్నఁ జెడుఁగార్యములన్నియు నొక్కపెట్టునన్. 19

ఆ. మందమిత్రదాసు మందించి పిమ్మట, మన్న చెలితోడ మాటలాడి
విజయసారుపీడు విడిపింపవలె" నంచుఁ, దనదు డెందమున దలఁచి పడఁతి. 20

ఆ. రాచవెజ్జునొకనిరహిమీఱఁ బిలిపించి, యొకకడాని గద్దనునిచి మంచి
పసిఁడితోడవులెన్నొ పసదనంబుగనిచ్చి, యిట్టులని యొసఁగూర్మి యుట్టిపడఁగ. 21

క. "చెడుగు మొగంబులు వెనురా, యిడిసేయుచు నిదురపట్టనీయవు రేలన్;
మడియింపఁగ వానికి విస, మిడవలయుంగానఁ దెచ్చియీఁగదె సరగన్." 22

చ. అనవుడు వానిపాడుకొనమంతయు నాతఁడెఱింగియుంటచేఁ
దినినను గొంతసేపు సుఖలీలనయట్టులకానిపించు మం
దును వసనంచి విప్పియిడఁదొయ్యలి నైకొని కట్టెఁ బైఁట చెం
గునఁ బడఁ జేచి యెట్లయినఁ గుంటెనకాని నిజంపుకోరికన్. 23

గీ. అంత వేఁకియుఁ దలయూఁచనలమికొమట, మిత్రదాసొక్కనాఁడెడమిక్కటంపు
టలజడిని బొందుచుండెనయ్యాడనెఱింగి, వచ్చె నచ్చటికా రాచమచ్చెకంటి. 24

ఆ. అడుగడెంచి తేనియలుచిల్కఁ బల్కి, బలికి వెలికిఁ; దనదు పైఁట చెఱఁగు
నందుఁ గ్రాలుచున్న మందుముల్లియ విప్పి, వానిచేతఁ బెట్టి పలికెనిట్లు. 25

సీ. "తలఁగోయు నేఁడు [illegible] లకింగలప్రగుండు వేఁకి పాలింటిబల్లోఁక చుక్క
[illegible]

జన్మినాహత్తి నిజకాఁడుసింగంబువింతజవ్వనమిచ్చువేల్పుబువ్వ
బహలికఁదోలఁగించుపన్నిటిపెనుబావిపలుజబ్బులను జెండఁ బ్రతుకుమందు
దీనిమూన్నాళ్లుగైకొన్నమానుసెట్టి, తెవులులైననుగొమ్మ'' నితెలుపవయొసఁగాఁ
గడిఁదికూరిమిబయలికి గానిపింప, సౌర! చెలిమెంతజంతయోయరసిచూడ. 26

ఆ. మిత్రదాసుఁడంతమ్రింగకదానిని, బదిలపఱిచెనొక్కబదరికమున
గొప్పతెవులుగలిగినప్పుడుగొనవచ్చు, ననితలంచితెలియకామెగట్టు. 27

ఆ అపుడుతోడుసువాసెననియెంచిదొరసాని, పుడమిఁజేనికడకుఁబోయియతని
యదనెఱింగిమాటలాడుచుఁబల్కెవెం, బడిగఁగూఁతుకతనునడివెనిట్లు 28

గీ. ''కంటిరోకానరోతమకన్ననిసుఁగుఁ, బెండ్లియాడెనుజుఁడినిజుపేదవిజయ
సారుఁడుడిగంబుబత్తిమైఁజలుపవచ్చి, గీమునకుసామిరైయెనట్టులేమిచెప్ప. 29

క. నీకూడుగుడుచుచుండియు, నీకన్నియమదినచెఱిచెనీదువిలాఁతిన్
గైకొనఁదలంపఁబోలును, గాకుండిననిట్లుసేయఁగడఁగునె తండ్రీ! 30

సీ. దొరబిడ్డయడుగుఁదామరలకేగానితామ్రొక్కఁడుబలుపేలుపునకునైన
దళవాయినిసుగునందమెకానియిసుమంతకనెల్లదించువిల్కానినైనఁ
బహువాల్కడుకుకట్టనుడువులనేకానివిననిచ్చగింపదువేణునైనఁ
జేరుపదొరబొట్టెచేఁతలనేకానితలఁపదుచెలులాడుపలుకులైన
నేమిమందులుమ్రాసెనో; యేమిమంత, రించెనో; గానితెలియదుచేవగల్లు
లతనితోడిపజగమనియలరుచుండు, మనకళావతియేమందుమన్న తండ్రి! 31

ఆ. వలచువారులేరొ! వలపించువారలు, లేరొ? పుడమినడరులేమలందుఁ
గంటిమటవెయిట్టికతలుమున్నెప్డైనఁ, బ్రొద్దువంగడంపుబొబ్బమెకమ! 32

క. ఇలునడిచెడకుండఁగఁ, జుట్టలుగొట్టకయుండఁజప్పటలు; తగువారల్
పలుమాఱునవ్వకుండఁగఁ, నిలుపఁగదేపేరుపెంపునేలయొడయఁడా!'' 33

గీ. అనిపలుకనేయివోసినయగ్గిపగిదిఁ, గాలఁదాఁచినకటిత్రాఁచుకరణిఁ జేఁచు
మండిపడిపండిబంటులపిండుఁబిలిచి, పలికెనిట్లనికనులనిఁగలముగురియ 34

ఆ. ''బంటులార! నాదుపట్టికిఁజెడుకఱ, దలనుగఱిపిమరులుకొలిపిదానిఁ
బెండ్లియాడినట్టివిజయసారునికిసం, కెలలువైచితెండుకొలువునకును!''. 35

క. అనవుడు ''పల్లే,'' యనుచుం, జనివారలువెదకివిజయసారునికింగిం
కనుసంకలియలుదవిలిచి, కొనివచ్చిరిఁజేనిమ్రోలకుంజలముమెయిన్. 36

గీ. ఇట్టు నాని తేరమదినల్కపట్ట లేక, కన్నుగవ నిప్పులురుల మొగము జేవు
రింప సికకంటిపాలికఁ బెంపు మిగుల, నుపయఁడిట్లను దళవాయి బుడుతఁ గాంచి. 37

ఉ. "కట్టిఁడి! కంటక్రొవ్వన నుగన్నులుగానక నాదు నెయ్యపుం
బట్టిని గల్లయిచ్చకపుఁ బల్కులఁడక్కొనరించి దానికే
ల్వట్టితె? నీదు డెందముఁ బాడిదలంపక డొంగమాడ్కి; నీ
దిట్టతనంబు నీకెవరు దిద్దిరిరా? పలుగాకి కుఱ్ఱఁడా! 38

చ. తొలుత నుజీమ కట్టు నెకొదోమ మొకట్టు నొయంచు వేయిక
న్నులఁగని పెంచినందులకనంగఁ గొమార్తె నెడొంగిలించినా
వెలమిని నోరికోగిరము నిచ్చిన బల్కులకక్కటక్కటా!
పలుగుఁదనంబునం గయి నెపండ్లను జీలిచి వైచినావురా? 39

ఆ. పెంచి పెద్దఁజేసి విద్దెలు నేర్పించి, నందులకును నాదు కందువునకుఁ
జెడుగొనంబుల్బ్బఁజేసితి; కుడిచెదు, కూడు కూలఁద్రోసికొంటి; తులువ! 40

ఆ. తల్లి దండ్రి లేని పిల్లు డనుచు జాలి, పడి మొకంద నాదుకొడుకు పోల్కి
నరయుచుంటిఁ గొంచెమైన నావిసువాస, ముంచవైతి; దోసమెంచవైతి. 41

క. మును మీ యయపోరితమునఁ, బొనరించిన మేలుదలఁచి పాలియింప నెడం
దనగోర్కి పాడమకున్నది, చెనఁటీ! యటుగాకయున్నఁ జీల్పనె నిన్నున్. 42

గీ. నేను నాటిన చెట్టును నెరుమదికి, మిక్కుటపు మెత్తఁదనమును నెక్కొనంగఁ
జేసినకతంబునను నిన్నుఁ జెండుటకును, బొడమకున్నది తెగువ; కావునను వినుము. 43

గీ. నేఁటి సుతనీవు నిముసమీ నేలనిలువఁ, గూడదట్టులనిల్చినఁ గూల్చివైతు"
ననుచుఁ దలవాంచి దళవాయి యనఁగ బిడ్డఁ, డేమితోఁచక ఊపడియెను గలంత. 44

క. పడఁతుక యొూర్తపు డాచెలి, కడకుం జనియా మెతండ్రిగాటపు టలుకన్
బసవాల్ బుడుతకుఁ జలిపిన, బెడిదపు టానతిని దెలుప బెగ్గిలి వగతోన్. 45

సీ. తెలిబాజులీను ముత్తియపు మేల్జగిలె పైఁ జిఱుబొమ్మలకుఁ బెండ్లి సేయవిడిచి
చిలుకబోదలకు మచ్చిక మీఱఁ దినిపించుచున్న తీయని పండ్లను జగించి
తలిరు జొంపంపు టందపుఁ గుఱాళములఁ బూవిలువజీరు నిపూజసలుపుట్టుడిగి
పక్కిరాఊాలయుప్పరి గాబంగరుతూఁగుటుయ్యెల చెలులతో నూఁగమాని
కన్నుఁగవ వేఁడినీటులు గడలుకొనఁగఁ, జిన్నవేసలివీపునజీరులాడ
వినువిజేగి మీఁదఁబడ్డట్టు విన్నఁబాటు, దనరవచ్చెఁ గళావతి తండ్రికడకు. 46

వ. ఇట్లువచ్చి యమ్మచ్చెకంటి కన్నీరుమున్నీరుగాఁ బాఱఁ దండ్రియడుగుదమ్ముల వ్రాలి
యిట్లనియె. 48

ఆ. "కన్నబిడ్డమీఁదఁ గనికరంబునుబూని, కింతసేగుసేయ నేలనయ్య;
యకట! లోనిదాయయగుకిన్కనడచియా, నెలవునందు నోర్మినిలుపుమయ్య. 48

క. ఒరులు చెవినూఁదిపోసిన, పరుసంబులునమ్మికన్నపట్టికి సెగగల్
పొరయించి వెతలఁ బెట్టుట, పరువెఱిఁగినదొరకునీకుఁ బాడియె తండ్రీ; 49

క. చిననాఁటనుండియీతని, గోనములుగనుఁగొనుటచేసుగుడియనిచక్కం
దనములకుంగనియనియెడఁ, దనుమేల్పడియుండియుండితండ్రీ! తుదకున్. 50

క. తలిరుజిరాదొరదాడికిఁ, బలువితములనోడి కేలుకట్టితిఁ జెఱవా
రలెఱుంగరుసూయీతని, వలననుదోసంబులేమిపరికింపంగన్. 51

ఆ. కానననన్నుఁ జూచియైననుగోరంపుఁ, గలఁనితనితండ్రిబలిమినీకు
నుసుఱులొసఁగినట్టివిసువాసమైనను, దలఁచికనికరింపఁదగునుతండ్రి!" 52

చ. అనవుడు కేఁడుమిక్కుటపుటల్కనుగన్నులనెఱ్ఱఁజేసి "నే
నినుబలురాకొమారునకు నెమ్మినిబెండ్లియొనర్చి; యల్లువా
నినిమనయింట నేయునిచి నేలనునీకొసఁగంగనెంచితిన్
జెనఁటిని జెట్టవట్టితివె? సిగ్గదఁబూనకనీవుకన్నెరో! 53

ఆ. నిండుసిరులనలరునెఱరాచసింగముల్, పుడమిలెక్కలేకపొదలుచుండఁ
గుడువఁగూడు; కట్టగుడ్డయులేనిచె, న్నంటినీకుదొరకెనా? మగండు" 54

వ. అనినఁ గళావతి తండ్రి కిట్లనియె. 55

చ. "కడిఁదిసిరిం జెలంగునొకకక్కసపుంబలురాచబూచికిం
బుడుతనొసంగియుమ్మలికమెంబిదపంబడుకంటెఁ బేదకిం
పడరుగొనంబులందనరునట్టియుటంకికిఁ బెండ్లిచేసినన్
బుడమిదొరా! యసంబునినుఁబొందదొ! పెద్దలుమెచ్చరో? మదిన్. 56

క. ఎనలేనికలిమినలరెడు, నినుఁబోలినబల్లిదునకునెఱినల్లుండై
తనరెడునితనికినెద్దడి, తనమెక్కసనుండునయ్య? తండ్రీ! చెపుమా." 57

వ. అనిన రాజవాహనుండిట్లనియె. 58

ఆ. "నీదుసవతితల్లి నినుఁజంద్రవర్మకుఁ, బెండ్లిసేయుమనుచుఁ బెక్కువగలఁ
దెలిపె నెలమి నామెపలుకులకేనియ్య, కొంటినిన్ను; వాలుగంటిమిన్న! 59

క. మేమిరువురమిట్టులనీ, సేమంబును గోరుచుండ; సిగ్గతివైనీ
ప్రేముడిఁబలుకవసుసెసఁగితి, మామనులనుగొందలంబుమల్లడిఁగొనఁగన్. 60

ఉ. పిల్లవునీ వెసాయనఁగుబిడ్డఁడవై నను నీ వెయంచు నా
యుల్లమునందు నమ్ముకొనియుంటినిగూఁతుర! యిన్నినాళ్లయో?
తల్లినిసక్కనర్చితివి; తండ్రికనుంగవమూసినావు; న
న్నెల్లలునవ్వఁజేసిత" ననిట్లనుసయ్యకుబిడ్డయర్మిలిన్. 61

ఉ. "విన్నపమాలకింపఁగదెవీఁద్రునువాండ్రునుబోలెవెత్తివై
యన్నలమిన్నమాటచెవియందొగిఁజొన్పి; కడిందిబల్లిదున్;
గన్నులవిల్తుఁబోనిచెలికానిని గాదనిత్రోసియక్కటా!
కన్ననిసుంగుడెందమును గాఁతియవెట్టుటనీకుఁబాడియే. 62

గీ. అయ్యయో! యట్టిజగజెట్టినవలఁదఁటిమి, చెన్నఁటికిఁగన్నియను బెండ్లిచేసివాని
వలనసుగములఁగూరుపఁదలఁచుటరయఁ, గుప్పకాలిచి పేలాలుకుడిచినట్లు. 93

గీ. కానఁగినుకనుదిగఁద్రావికనికరంబు, నీదుడెందపుఁదమ్మిని బాదుకొల్పి
విజయసారునిమనవీడువీడకుండ, మరలనుత్తరువునరింపుమాబిజాన. 64

ఆ. అట్లునీవుసలుపవైతేనిఁనుఁగూడ, నతనివెంటననుపుమయ్యయిపుడె
యెల్లవారికన్నెక్కుడుచుట్టంబు, మగువలకునుదలఁపమగఁడెకాదె. 65

సీ. చక్కెరబొమలకుఁజొక్కంపుఁబెనులిబ్బిమదినెంచిచూచినమగఁడెగాదె
పువ్వారుబోండ్లకుమంగొంగుబంగారుమదినెంచిచూచినమగఁడెకాదె
కొమ్మహూటువలకుగుజ్జుమామిడిపండుమదినెంచిచూచినమగఁడెకాదె
పొలఁతుకలకుఁగోరికలనిచ్చు బలువేల్పుమదినెంచిచూచినమగఁడెకాదె
నెలఁతుకలకునుదొంటిపున్నియపుఁబంట, మదినిదలపోసిచూచినమగఁడెకాదె.
పడఁతుకలకును వెలలేనిపసిఁడితొడవు, మదినిదలపోసిచూచినమగఁడెకాదె 66

క. తలిదండ్రులపైఁజూపఁగ, వలసినగారాముకంటెవగకానిపయిన్
బలుకూర్మిచూపవలయును, మెలఁత; సగంబతఁడుతనదు మేనేగానన్. 67

గీ. చెలువుఁడీసుమంతచూడనిచిన్నెలెల్ల, నింతులకుఁబట్టపగలింటియెండలోన
నిడినదివ్వియకాదటేయెంచిచూడ, మగనితోనున్నయదిచూవెమగువబ్రతుకు. 68

క. నెలలేనిరేయి; నెత్తా, వులడంగినపువ్వు; మేరువుంబాసినపే
రె; లమినిగూరిచినునిచెడు, చెలికాఁడునులేనిముద్దుచెలివితగాదే. 69

క. మగఁడున్న నన్ని సిరులును, మగువలకున్నట్టి చూవె మగఁడొక్కండే
మగువకును లేఁడొ యామెకుఁ, దగుసిరులెన్నెన్ని యున్నఁ దలఁపవితసుమీ. 70

ఆ. కన్నవారిమీఁదఁ గలతీపికన్నను; గన్నబిడ్డమీఁదఁ గలుగుతీపి
కన్న; మగనిమీఁదఁ గలతీపి హెచ్చుసూ, క్రాలుఁగంటులకును నేల ఔఁడ! 71

సీ. కడుపారఁగన్న చక్కనిముద్దుపిల్లలపైనున్న కూర్మియే పాఱఁదోలి
కందోయికిని యెప్పచందానఁగా పాపతల్లి పైఁగల నెమ్మి తఱిమివైచి
చెమటపట్టిన నెత్తురిచిందినట్లు కలఁగు తండ్రిపైఁగల పేర్మి తలఁగఁబెట్టి
తోడినీడలఁబోలు తోడిచేడియలపైఁ దనరు మక్కువ యెల్ల దవ్వుచేసి
కన్నవారెంత కలిమిని గలిగియున్న, గవ్వయైనను ముట్టక కాఱుకాన
కెవనికో యకేగెనమయంతి మివులఁ దమిని, మగనికై కాదె మెఱుఁగ వేమన్న ఔఁడ! 72

ఆ. కడఁది కాణయాచిక లిమినిదిగనాడి, కోనకరిగె నెవనికో అకుమున్న
పుడమి వెలఁది ముద్దుబోట్టియయ్యెఱుఁగవే, మగనికో అకుగాదె మన్న ఔఁడ! 73

గీ. వాలుఁగంటికి నెటువంటివలపుగలదొ, మగనిపై; నట్టిమక్కువ మగువమీఁద
మగనికిని నైతముండును మగల ఔఁడ! జగమునను మిక్కుటంబుగ తగులమిదియె. 74

వ. తండ్రీ! నీవురులకుం జెప్పవాఁడవుగాని యొరులచేఁ జెప్పించుకొనువాఁడవు గావు జగంబున నీ వెఱుంగని పాడిలేదు. కావున నన్నుం గూడి విజయసారునితో వెడలనడఁచుటొండె నతని మనవీటనిలుపుటొండె నీ వెంట నీకుంబోలిన తెఱంగున నొనరింపు" మనిపల్క "యయ్యా! కడసారి విన్నపం బొక్కటి విన్నవించెద. నా యెడఁ గనికరించి సద్దమైనాలకింపు" మని యిట్లనియె. 75

ఆ. "ఎవనిమీఁదఁ గిక్కహెచ్చునో యతనిపా, యమునఁ దా దుతల్లియందు నీకు
వలపు కూర్మి నడ్డువచ్చినవారిపై, నెట్టులుండు నెక్కొయెంచుకొనుము" 76

క. అనియిటు వేఁడెడుకొమరితెఁ, గనలునఁ గనుఁగవను నిప్పుకలు నురియంగాఁ
గనుఁగొనికసరుచు నొడయఁడు, తనయుల్ల ఫుఁదమ్మినిట్లు తలఁపఁదొడంగెన్. 77

ఉ. "అక్కట! తండ్రికోరికల నాఱడి సేయుచుఁ; గోడెగాండ్రకున్
మక్కువమీఱఁగమ్మలనుమాటికిఁ వ్రాయుచుఁ; బాయమింతయున్
జక్కగరాకము న్నెనెఱజాణతనంబులకెల్లనెల్లయై
మిక్కుటమైనకొండలము మేకొనఁ జేయుదురాఁడుబోట్టియల్. 78

క. పలుతెఱఁగులఁ బెంచినగా, దిలిపోఁతురెపలుకువినక తెగంబడినన్
జలిపం[illegible] 79

వ. అతనితలపోసి కానకకన్నకూన గానఁ గూఁతు నేమియుఁ జేయమదిఁ గొలుపక విజయసా
రుని సంకెలలువదలించి నగరియవలికి వెడలనడఁచి యయ్యోడయందు చివాలున నాల
గంబువిడిచి యంతిపురికిం జనిరి, ఆనితోడనతక్కినవారును దమతమయిక్కలకరి
గిరి కళావతియును దలమువప్పిన కొంపలంబు డెందంబునఁ గ్రందుకొన నేమియుఁ
దోఁచక తనలోఁదానిట్లు తలపోయందొడంగె, 80

సీ. ‘‘పలుమాఱుహాజ్జులఁబడి మొజ్జవెట్టిన వాలింపఁడాయెగా యనుఁగుఁదండ్రి
గాదిలినిసుఁగసుక నికరమిసుమంత మదినెంచదాయెగా మాఱుతల్లి
పట్టిపైనీకింతకట్టల్క తగదని వినిపింపవైరిగా విందులెవరు
ఇదిపాడిగాదంచు హేజీబోకండైనఁ దెలుపఁడాయెను గదా తెగువచేసి
యేమిసేయుదు; నిజ్వారి నెట్లుగడతు?, నాదువలపులకాణాచి; నాయనుంగు
చెలిమికాఁడేఁ బలితంపువలపుటగ్గిఁ, బడికుమారిలియుసురులు వెడలకున్నె. 81

సీ. కేలఁజిక్కినయట్టి వేలుప్రమానికంబింటఁగల్గిన తెఱఁగంటి చెట్టు
కట్టుకంబము జేరినట్టి జేజేగిడ్డి పెంపుచెందినపున్నియంపుఁబండు
మెప్పులీవచ్చినమిను సిగ దేవరకంటబడ్డట్టిబంగారు తొడవు
తినవోరికక్కిన తెఱఁగంటిబోనంబు పెట్టెలోఁ బెట్టిన పెద్దలిబ్బి
కటకటా! పోయెనా తంత్రికతననింక, నేమిసేయుదు? నెవరు నన్నోర్చువారు
చెఱకువిలుకాఁడు పఱఁగించుకఱకుచుఱుకు,ములుకులకు నెట్టులుసురులు నిలిపికొందు

క. ఆనివగలఁబొగులు కూఁతుం, గనుఁగొని యాసవతితల్లి కనికరమెడఁదన్
బెనఁగొన్నదానిపగిదివి, జని చెంతను; బుజ్జగించిచనువుననని యెఁ. 83

సీ. ‘‘నిండుజాబిలిఁ గేరునీనెమ్మొగముతీరు మంచుగప్పినతమ్మిమాడ్కిఁ దనర
బంగారుజిగిమీఱుపడఁతి! నీమెయిసొరు వాడినలేఁదీఁగవలెను గ్రుక్కఁ
జిగురుటాకులకీవిఁ జెన్నుపుచ్చెడు మోవి యెల్లంబువుం బోలె వెల్లఁబాఱ
మరుతూపుగమి వేలుమగువ! నీకనుమీలు పగలింటికలువలపగిది నలర
గరితరో! మాటిమాటికి మరులుకడలిఁ, బడికడనుగాన కేటికినడలెదమ్మ
నేఁటిరాతిరి నిన్ను నీసీటుకాని, నొక్కతావునఁ జేర్చెదనూఱడిలుము. 84

ఉ. ఇప్పుడు నీదు తండ్రిమది నెంతయుఁ గిన్కనుబూనెఁగాక; యో
యొన్నెలకప్ప! నీపడెతునుత్తలముం బొదగన్న సైచునే
గుప్పనఁ బిల్చి నీమగనిఁ గూరిమినెక్కొన నింటఁ జేర్చి; తా
నొప్పుగఁ జూచు డెందమునఁ గొంపలమంపఁగఁ బోకుమింతయున్’’. 85

గీ. అనిపలికియక్కళావతినంతిపురికిఁ, గొనిచనియెఁగల్లకూరిమికొసలుసాగ
నామెనెనరుగడించిమేనల్లువాని, నెట్టులైననుగేల్వట్టనట్టుచేయ. 85

న. అంత 87

గీ. పట్టపగలింటనెత్తమ్మిపడఁతిమిన్న, నలరువిలుకానిదురవస్థనలరఁజేసి
నట్టికొలచుట్టుకొనని ల్వనలవిగాక, పడియెనఁగ్రుంకెఁబడమటికడలిఁబ్రొద్దు. 88

సీ. పడమటికొండపైనడయాడుతెఱఁగంటిచెలులుగట్టినతోఁపుచీరలనఁగ
ద్రాడుతాలుప్రపైఁడిమేడపైదాపినబలుకెంపుగుంపులబాజులనఁగ
నలఁకులన్వాలుగంటులుచల్లులాడుపాలుపైఁబగ్గుండిపాడులనంగ
సంజకడనాడుమినుసిగసామిమేన, నలరుచిలువలతలలపై వెలయుమాని
కములజిగులనఁనెల్లజగంబునందు, సంజకెంజాయలెంతయుఁజూసువిూఱె. 89

క. కలువచెలిదాయశోఁదమ, కొలపుందొరయైనపిచ్చుకుంటువెడలుటన్
మొలఁగందగదనిగూండ్లకుఁ, బులుఁగులుచనెఁగందువులనుబొదిగిటఁజేర్పన్. 90

సీ. మగనివెంటనుబైఁడిమలచుట్టివచ్చెడుచాయమద్దియమేనిచాయయనఁగఁ
బొడమఁబోయెడుపాలకడలిపట్టనుగ్రమింగఁగదలివచ్చినతలగామనంగ
నెలరాకకలరిరేనెలఁతమున్నవరించి నట్టిచక్కనినీలిపుట్టమనఁగ
నెత్తమ్మిపిందుమున్నిటనుబడఁబైకెఁబొంగువార్వపుటగ్గిపొగలనంగఁ
దెఱవలనుబాసికలఁగడుతెరువరులను, బాములనుబెట్టఁదమకేఁడువచ్చెననుచుఁ
దెలుపవచ్చినతమ్మిదదిమ్మనంగఁ, గ్రమ్మెఁజీఁకటులెల్లజగమ్మునందు. 91

గీ. అనయమునుదన్నుమక్కువదనరబిగ్గఁ, గౌఁగిటనుజేర్చుచెలువుఁడొకలువనాడు
విడిచిచనెననితమ్మిబల్వెతలనొందె, నైపఁగూడునెయెడబాటుచానలకును. 92

గీ, తమ్మిమఱుఁగుననున్నట్టితనదుమగనిఁ, గానకొకజక్కవపులుంగుకలఁతమీఱ
నెమకుచుండెనుగూడునునీళ్లువిడిచి, యౌర ! వలపిట్టిదనితెల్పనలవియగునె! 93

గీ. ఆలజగమువిందుగ్రుంకెడునపునందుఁ, దనజిగులనెల్లగేస్తులకనువుమీఱ
నొసఁగవారలుతమయిండ్లనునిచిరనఁగ, దివ్వియలుమిక్కుటంబుగనివ్వటిల్లె. 94

సీ. నెలరేలుచెఱలాడునింగియుప్పరిగపైఁగీలుకొల్పినమగఱాలనంగఁ
బుడమితామరమీఁదనడయాడుతఱియనుతెలిపిట్టయిడుగ్రుడ్లతెగలనంగ
జగపుజాలునసజ్జుజాలారిపైచిననచీఁకటివలనొప్పుచిల్లులనఁగ
మునుమాపుకడనాడుముక్కంటిజడనుండిచించెడుమిన్నేటిచినుకులనఁగఁ
బగలనుపసిండికన్దొరపాగరడంచి1 యిరులనెడునేలనదనునాఁబరుగుసలుగు
వ్రాపనెలకోఱనెత్తవేల్పులాగిఁజల్లు, విరులనంగనురిక్కలుమింటఁదనరె. 95

సీ. మఱకాంతిదనరినెరాణికెల నెప్పంబూంతిమీఁదాల్ దొరకూర్మి మేనమామ
మిన్నుద్రిమ్మరులకామెతలు వెట్టెడుసామి సెగకంటియొకిమీనిజగిలె కాఁడు
కలుములఁబలుకూర్పు క్రొక్కుటిసైదోడు రతసాలగనికి గారాబుపట్టి
మినుతమ్మిరోలఁకునమేలఁగాఁడు రాయంచబండిరిక్క వేలందివాలపుకాఁడు
మంచులచుట్టంబునెచ్చెలుమన్నగాఁడు, కలుపజవరాలికింగూర్పుచెలిమికాఁడు
చలువకంపులు వెదజల్లుచందురుండు, తొలికడఁజెలంగె వెన్నెలపులుఁగులలర. 96

సీ. పాలమున్నీటిమైఁబర్విలించినకత్త్రీసంగాతకానినైచాయయనఁగ
విరిసినతెలిదమ్మివిరిమీఁదనలరారుజమిలిముక్కాలులగుమియనఁగ
సిబ్బెపాపాపఱాతునక్కటిపై నెప్పఁగడితెంపుఁగటీమ్ముగమియనంగ
గనువిప్పవొరలజక్కరమిక్కటంబైనవలపులీనెడునల్లకలువయనఁగ
సోఁకుమూఁకలవడఁచినజోదుతోడు; మొలనుదాల్చిననీలిదువ్వలువయనఁగఁ
జందమునియందుఁదనరారుకందు మెఱసెఁ, జూచువారలచూడ్కికిసొబగునిగుడ. 97

చ. దొరయకుప్రాన్గురుంకఁగనెతోరపువేస్కజగంబునేఁచఁగా
తీరులనుప్రాఁకఁజేలుపొకఁడేడ్డైఅముట్టఁగఁగల్వరాయఁడన్
సికిమగఁడాతినింగాడపిచెచ్చెరనెమ్మొయిదాకిపిండుపై
బొరిపొరిఁజల్లునక్కటికపుంజలకఁబనఁబొల్చె వెన్నెలల్. 98

వ. ఇట్లెల్లయెడలఁబిండియారఁబోసినట్లు పండువెన్నెలలు గాయుచున్నతటిఁమంజుభా
షిణి సారెసారెకు నీరికలెత్తు తనకోరికలం దీఱుచుకొననెంచి యయ్యాలిమగల
నెయ్యనెయ్యస నొకకందువతావునఁజేరిచి యారాచేడియ యూఁడనిబాడకుండ
దిట్టరులకుకెట్టులంజుట్టుపట్టులఁ గావలిపెట్టితనయిచ్చంజనియె నంత 99

చ. కనఁగనవిరుకొల్విలయికాఱఁగఁ; గొప్పరజాజీమూపునం
దనరఁగఁ; దొట్రుపాటుడుగఁదమ్ములఁగూడఁగ ; వేస్కకానిమో
మునఁదనమోముచేర్చి వెతపొందెనురాచకొమార్తె; యాతఁడున్
వనటనుమున్గియేమియునుబల్కఁగలేకకలంగెనంతయున్. 100

ఆ. కొంతవనకనిట్టుకొందలంబునమున్గి, యొకరికనులనీటినొకరుతుడిచి
వైచికొనినపిదపవలపునపళ్వాయి, కొడుకుపలుకుకేనికాఁతుఁగాంచి. 101

ఉ. "దయ్యముజాలిమాలినను వర్వానరించెనటంచుగుండియల్
వ్రయ్యలువాఱనీవిటులవందుగ నేటికి నాదుబొందితా
నెయ్యెడనున్న నేమి? యిసుటీక్కడెయ్యెడనటుంచునమ్మరిూ

నెయ్యము ద్రెంపికొన్నఁ దెగునే? మగువా! మదులొక్కటైనచోన్. 102

మ. అలయంబోణిరో! యామడల్ మిగులదవ్వైనన్మదుల్ దవ్వులే?
కలఁతంబొందినకూడివచ్చునట వేకర్జంబుసుంతేనియున్;
బలురావంగడమందుఁ బుట్టిచదువుల్ బాగొప్పఁగా నేర్చినీ
వెడఁదండ్రిట్టఁదనంబువీడినను నే నేమందువాల్గంటిరో! 103

క. ఎడబాటునుగూడికయును, బడఁతీ! సతమనుచుఁ దలఁపవలదుల్లమునం
దడరెడుకూరిమికొన్నా, ళ్ళెడమైనన్విడిచిపోవునే? యెలనాగా!" 104

వ. అనియీయాడిలంబలికిన పలుకులకచ్చిలుకలకొలికి యలజడి యొకించుక యడఁచికొని పొరలిపొరలివచ్చుకన్నీరు గ్రుడ్లంగ్రుక్కికొనుచు విజయసారునిందిలకించి యల్లనల్లన నిట్లనియె. 105

ఉ. "నావెలలేనిమానికమ! నాకనుగల్వలచందమామ! నా
దేవర! నాయనుంగువలదీవియఁ బెంపొనరించు చెల్మికాఁ
డా! వెతలొందుచున్ బెఱవిలాఁతికి నీవిటులేగ నింక నే
నేవగ సైతునీవలపుటింగలపుంబలుకాఁక కక్కటా! 106

చ. కనుఁగవ నొక్కసారి నినుఁ గాంచినఁ జాలువరాలమూట నా
కొనరినయట్లు సంతసిలుచుండుదు; నీవొకపల్కు చెల్మిమై
ననినను వేల్పుఱేనిసిరియంతయునబ్బినయట్లుబ్బుచుం
దును; నినుఁబాసియీయొడలితోనెటునిల్తును జెల్వపుంగనీ! 107

సీ. తమిఁబంటకారుపున్నమనాఁటిరేవెల్గుపాలుపుమీఁఱఁగ మ్రోలనిలిచినట్లు
తొలిబామునందలిబలుపున్నియపువామియొడలు దాలిచికంటఁబడినయట్లు
విలువమాటయటుండఁ గొలఁది చెప్పటకైన దొరలేనిరతనంబు దొరకినట్లు
కలఁగన్న పేదయక్కఱదీఱ మేల్కని పెనులిబ్బితోడనెకనినయట్లు
పొందునాయెదసంతోసమునుగరంబు, నిన్నుఁ గనుఁగొనినపుడెల్ల నీటుకాఁడ!
కటకటా! నీవుదవ్వైన నెటులనోర్తుఁ, జిలుకదొరరౌతుబలువాఁడిచిలుకుగమికి. 108

చ. వలపునునీటివామిఁబడి బాములనొందుచునొడ్డుగానకు
త్తలపడుచుండమాలిమివితంబునఁ జెంతకు నేగుదెంచినీ
బలితపుఱొమ్మునాఁగలముపైనిడినన్ దరిఁ జేర్చియీయసు
ర్నిలిపినసామివీవ; యెటునిన్నెడబాయఁగనేర్తునక్కటా. 109

చ. చిలుకలుగూయ; రేవెలుఁగుచిమ్మఁగనిప్పులు; కోయిలల్ హళా
హళియొనరింపఁ; దెమ్మెరలుహోవడిసల్ప; మరుండువాఁడిము

ల్కాలుకరియుంగ ; జేరిమినిఁగొండలమండెడునప్పుడామదిన్
జలువలేదంగఁ జేసినసుధాకళిచెట్టులవీడుదున్నినుక్. 110

సీ. నెగడుకొమ్మెమ్మెఁబోలు వెన్నెలలచేతఁ వేఁగుచునుసైపఁజాలక వెతలఁగుడుచు
పట్టుగానుండఁగ కెమ్మోవిపానకంబు, నిలిపితివి మేనునినుఁబాసినిలువఁగలనె. 111

ఉ. అలుకజీరానతీరుసొబగంతయుఁజూడఁగొనంగఁజాలునీ
చెలువము ; ప్రస్ననప్రస్నెలని సీయనిమాటఁడుముద్దుమోము ; వె
న్నెలనగునీడుచిన్నగవు ; నిచ్చలుడెందమునందలంచి నే
వలపెటునిల్పుచున్మదనివాఁడిలకోరుల కెట్టులోరుతున్. 112

ఉ. పదిలముప్పసిడీపొదకుపల్లియకీవుచనంగవంతమైఁ
గనుఁగవపత్తి పెట్టుకొని కాచుచునీచను త్రోవఁ ; జప్పుడై
ననునటనిల్చినయనినామదిసెంచుచుఁ దేటిపాటఁగాం
తునుగడుపవ్వవోవమునుదూఁకలికెట్టుల సైతునక్కటా ! 113

సీ. మదికదలఁగనీదుతీయనిమాటవిన్న, నీమొగముఁగన్న నెమ్మదినిండుమరులు
గుడుపొడమునుమేనుకీకడనునిలువ, నలవియేనిన్నుమరువ? నెయ్యంపుసకుఁడ !

ఉ. దయలోఁగ్రమ్మిమీమొగమునించుకకన్పడకుండఁజేసినక్
బుటపుటపొక్కనానయని ప్రొద్దిఁకఁగ్రుంకకమున్నప్రొంతలక్
దుడుకుదివ్వెలెమ్మను మఁదొంపనసేయుదునట్టిదాననె
ప్పుడునునిల్చికొంచుమెయిఁబాసినినున్ దొరలేనినెయ్యుఁడా ! 115

సీ. ఆయునెలలైనహాయిగాననఁగిపెనఁగి, కూర్మిమైనొక్కతావునఁగూడియుండి
కంమువలనాడికొనకుండఁగటికదయ్య, మక్కటా ! దవ్వుగావించెననుఁగుసఖుఁడ!

క. నేకిచినసేదతున్నను, గారామారంగనొక్కకైవడిఁగనుచున్
గూరిమిమీఱఁగఁగౌఁగిటఁ, జేర్చికాపాడినావు చెలికాఁడ ; ననున్. 116

సీ. ఎన్నఁడునామీఁదనిసుమంతకినియవు నెనరునఁగనుఁగొందువనదగముల
నెజీఁగినాకోరికలింతలోఁదీర్తువు చెల్లెంద్రవలెఁ బెఱచెలులఁగాంతు
వాడితప్పవుజగంబట్టెట్టులైననువిడువవోరిమి నెట్టియెడలనైనఁ
బెఱపైకముచిల్లపెంకగాఁజూతువుమించనాడవుబలుక్రించునైన
నంచనెఱకొతుగ్రుడ్డులనసమనువిరి, మల్లెపూఁదావులను వెదజల్లినావు
పిడ్డియులకొజ్జబంతివై వెలసినాఁడ, విట్టినినుఁబాసియెట్లుందు నెమ్మకాఁడ! 117

ఆ. కడిఁడినిమలనపెరుపుపమితాలుపునకుఁ, బొడమకొక్క పేదకడుపునందుఁ
బుట్టినట్టులైననిట్టిచెట్టలులేక, బ్రతుకవచ్చుఁగాదెరహిదలిర్ప. 119

ఆ. అట్టిగొప్పకలిమియా వేలుపులవేలు, పొసఁగఁడాయెఁ; గోర్కి పొసఁగదాయె
నెవరివేఁడుదాన; నెటువీడుదానని, న్నలరువిల్తుబారికగ్గమగుచు. 120

సీ. జాజులు వెదజల్లుచరపంబుననుముద్దుపద్దెంబులనుగూర్చువారలెవరు ?
వట్టిమ్రాకులుచివుర్వెట్టునట్టుగమంచివలపుపాటలఁబాడువారలెవరు
వేనవేల్దునెదార్లు వేసచ్చితాఁకినబవరంబుగావించువారలెవరు ?
పేరోలగంబునఁబెద్దలందఱుమెచ్చఁబాడిపల్కులనాడువారలెవరు ?
కలికిపదియాఱువన్నెబంగారుమేడ, పైనిగూర్చుండిజిలిబిలిపలుకులాడి
యెలమినాకొడఁగూర్చువారెవ్వ? రకట?, నీవుమావీడువీడిననీటుకాఁడ !” 121

వ. అని పలికి యచ్చెలువ బలితంపుటలజడియుఁ; నలుకయుఁ; దన తలఁపున నలమి
కొన “నక్కటా! యొకక్కసపుఁ దలిదండ్రులారా! కానకకన్న మక్కువ
కూఁతురొక్కతియెకదా యను నక్కటికంబొక్కించుకైనలేక చిక్కులువెట్టుట
పాడియే” యని కన్నవారి నెన్నియోవగలఁ దెగనాడుచు “నోయిలువేలుపు
లారా! మీకుం జేలుసాచిమ్రొక్కెద—మాయయ్యదెంపంబునం గ్రందుకొనిన ప
లుగు తలఁపులఁ దొలఁగించి మాయెడ నాయనకు నేయం బొదవునట్లు చేయరే”
యని పలుమాఱు బ్రతిమాలుచు నింతంతనరాని వంతకడలి మునిఁగియున్న యదనున.

చ. కడవలఁబోసినట్లు కనుగ్రంతలనీళులుజాలువాఱఁగా;
నడుగులుతొట్రిలంగ; మదియందలిదిట్టఁదనంబుతూలఁగా;
నడలుచువీడలేనితమినల్లననీరెలుఁగొప్ప; బల్కెన
వ్వడఁతుకమిన్నఁగాంచిపడవాలునిసుంగుకడిందినెంజిలిన్. 123

క. “ ననరేదివయ్యమక్కట !, ననుపన్నొనరించెఁగానసాతిరో! నిన్నే
మనియూఱడింతు; నెవ్వగ, మనకిద్దఱకొక్కరూపెమదిఁదలపోయన్. 124

క. నామానికములమూటా !, నా మెయిగందంపుఁబూఁతె? నాపూబంతీ!
నామదినినిలుచువేలుప!, యేమాదిరినిన్నుఁబాసియేగుదునయయో ! 125

గీ. మొగపుటాముదఁజిక్కిడి మొగమునందు; నలఁతిసగవమువెన్నెలపాలయఁజేసి;
కలికిరాసిరికరణినాకడనునిలిచి, యెవరుగలిగింత్రుకందోయికెలమినింక. 126

ఉ. ఈనినదువ్వచందమున నెక్కడవచ్చునొమారుతల్లియం
చూనినబీతునన్నిగులనూర్చుచునీవును; బెల్లుసీతుచే
నేనువడంకుచొందురులనిండుకవుంగిలులన్మెలంగుచున్
జానరొ! నాఁడుపూఁబొదనుజల్పిననీవగముంచెనకాచమిన్. 127

ఉ. ఏవొక వేలుపుం బలెను నెవ్వగలందొరఁగించి ప్రేముడిన్
బ్రోవఁగ నిన్ను నా కొలువు బొల్పుగ నేగను ; మీఁద నెవ్వరిం
గావ్రనుటంచు వేఁడుదును ; గ్రన్నన నిన్నెడబాసి యక్కటా !
యేఁగఁగఁబోవ వాఁడెనిఁక నింతిరో ! మిన్నులువడ్డచోటికిన్. 128

ఆ. నా ముఖేలు రాచ మొగపురాయనికంటె, నీవె నాదు కంటికెక్కుడనుచు
మున్ను నాకిడినట్టి మురిపెంపుఁ బలుకిప్డు, మగువ! నన్ను ముంచె మరులుకడలి. 129

సీ. వడికి నైరించి చోమిగాని యెడఁదలొక్క, కైవడి నొనర్చి మెలఁగెదు కలిమి మనసు
దయ్యె మొదవించక యెచే సెవవ్వతోంటి, బాములందేరి నేస్తంబుఁ బాపినావె. 130

ఉ. కిలుకల కేఁడుమోవి మొగము కైవడి నందున టంచు నెందఱో
తెలుపఁగ నొంటి ; నెన్నఁడును దిన్నఁగఁ గాంచియెఱుంగ ; నిప్పుడో
చిలుకలకొల్కి ! యక్కలువచేడియ వేడుక కానిఁ జూడఁగా
వలపెను మీఁద నేమికనఁ బొల్పడఁ జేయునో ? యయ్యమయ్యయో ! ” 131

క. అని పలికి “ వాలుఁగంటి ! , విను ” మనిమజ్జయిట్టులనియె “ వెరవేకికి నే
యనుపఁగ నైతువో నిన్నుం. గనుఁగొనఁగ నెనా యెడం వకలవరపడెడున్. 132

ఉ, పడఁతిరో ! కావు ప్రోవ ; వికఁ బాయము చూడఁగ లేఁత ; కొండలం
బడఁగ నీమాటలందు లుకునట్లియనుంగుఁ జెలుల్ హుళిక్కి ; నీ
యెడఁ బసుపాల్గు బాలికల నెవ్వరు నుండగువారు సున్న ; యే
వడుపునఁ బ్రోవఁగాఁగలవొ పైపలిరో ! విరివిల్తుదాడికిన్. 133

ఉ. తమ్మినివాలి తేనియలఁ ద్రావెడుతు మ్మెదకొమ్మవోలెనా
నెమ్మొగమందు మ్రాలికడు నెమ్మినివా తెఱనానునింతలోఁ
నిమ్మెనివింటి వంటబలు కాఁకలకోరువలేక గ్రుక్కెడీ
నెమ్మెయిఁ బ్రోవఁగాఁగలవొ యిప్పుడు నన్నెడబాసి యక్కటా ! 134

సీ. తలఁపులుఁ గువో లెఁ జట్టు పల్ దాల్చిపరుస, వాఱుచున్న దిమూఁడు ముప్పరమునందు
నింపఁగా వచ్చెనప్డె రెండుజాలు, నిలువరాదిట నేనొక్కనిముసమైన. 135

ఆ. నీ మనసవతితల్లి నెఱజాణమనమీఁద, నలుకపూనియున్నయది ; యొకింత
కోపితో వనిచట నేనున్న సుద్దిఁదాఁ, జెప్పె నేనిపుట్టు సేగిగాన. 136

క. నెలవో సఁగి నన్నుఁ బంపుము, వెలదీ ! యుజ్జయినియను నెడు వీటికిఁ జనెదన్
బలితపుటలజడి విడువుము, తలఁపుమునను ఁజల్లనైన తతినుల్లమునన్. 137

ఉ. ఏమియునానఁ బోకు ; మెదనుత్తలమందఁగఁ బోకు ; కల్వలం
బోడుక నన్ను నెమ్ముల నొకింతకనిరిచఁ బోకు ; రేల్గలన్

సారెసుఁ గల్వరింపఁగనుము చానరో! నన్నని ; మాయుతల్లితో
వేరము పెంపఁబోకు వెరవేఁకిఁ గుమారిలఁబోకుమింతయున్. 138

గీ. ఏఁడుకొని సినమాఱుమాటాడకోర్మి, సైచియాతఁడు చెప్పినచందమునను
మెలఁగుచుండుము నీసరి మెలఁతలందు, బేసవడయుము నీవారు వేడ్క నొంద 139

గీ. ఇదియెతుదిచూపుగాన వేఁడెద నొకండు, పడఁతిరో! నిన్ను నమ్మిన బంటొకండు
దవ్వులందున్నవాఁడని తలఁచి సుంత, నెనరు నిలుపుము నామీఁద ననయ మెదను." 140

వ. అనిఁ గళావతి తన కలఁత వెలివిరియకుండ మదిం గుదురుపఱిచికొని విజయసారుని
కన్నీరు తన పయ్యెదచెఱంగునం దుడుచుచుఁ బొదిగిటం జేరిచి యిట్లనియె. 141

క. ఇదియేతుదిచూపనినుడి, వెదవేల? యనుంగుసఖుఁడ! వెరవారసిచే
రెదనీదుచెంగటికి నె, మ్మదిఁ దీఱని నెగులు చేఁగుమారిలకుసుమీ. 142

ఆ. తండ్రికన్న సవతితల్లి కగ్గప్పినే, నెట్టులైనవత్తు నెమ్మికాఁడ!
యంతదనుక నీవు వంతనుదిగఁద్రావి, కనులుమూసికొనుచుఁ గడపఁగదవె. 143

సీ. ఎప్పుడు నీరాక కెదురుచూచుచు నుండు కనుఁగవ వేఱొండు గాంచదనుము
సారెసారెకు నీదు పేరువల్కుచునుండు నోరుమ ఱొద్దియు నుడువదనుము
వేడుక నీకతల్ వినుచుండు జానుగు లెట్టిసుద్దుల నాలకింపవనుము
అనయంబు నీకుజోహారొనర్చు సిరంబు ముక్కంటికైనను మ్రొక్కదనుము
నిన్నుఁ గొండాడు నానాల్క నేలనెట్టి, యబ్బురముఁ గన్నఁ గొనియాడదనుము; నిన్నుఁ
దవిలి నయ్యెడంద దేనిపైఁ దవులదనుము, వలపుసంద్రంపుటోడ! నాచెలిమికాఁడ! 144

ఆ. కోడెకాఁడ! నమ్మి గొనబైన నామేను, నీదు సొమ్ము సుమ్ము నిక్కువమ్ము
ఎచటనున్న నేమి? యీకొమ్మనీముద్దు, గుమ్మ గాఁదలంచుకొమ్ము మదిని." 145

వ. అని పలువితముల వలపుదొలఁకు ముద్దుపలుకులు పలికి తన చివురుఁ గేలం గ్రాలు రతనా
లు చెక్కిన చక్కని బంగరుటుంగరంబుఁ దీసి యది తనతల్లి మేరమీఱిన గారామున
నొసఁగెనని నుడువుచు నాతని వ్రేలం దొడిగి యిట్లనియె. 146

క. "నను జూచినట్టులీబటు, వును జూడుము; దీనివిడువఁబోకుము నీబొం
దిని గలిగియుండనుసుమీ" యని, కనుఁగవ నీర్గారన తనిఁ గడు వేఁడికొనెన్. 147

గీ. అందులకు నీయకొని యతం డామె మెడను, వైచె దనకుత్తికనుఁ గ్రాలు పన్నసరము
"విడకతన యొడఁగలుగు ప్రేముడికిఁ దగిన, యంగమచ్చంబు గాఁదాల్పుమా" యటంచు.

గీ. పిదప వారొండొరుల మీఁదఁ బొదలుకూర్మి, బ్రదికియున్నంతదనుక ను వదలకుండఁ
జెట్టకల నేని మదిఁ దలపెట్టుకొనక, యుండ నొట్టిడుకొనిరి వారొక్కరొకరె. 149

వ. అంతఁ గళావతి చెలువునకు విలువగల పలువగలనగలును; లెక్కలేనిరొక్కంబును

[illegible] మూతనికి వేలుగలిగింప నెల్ల వేలుపులకుంగడుబత్తి గిడిగిల్లొనరించి మఱి
యు [illegible]. 150

క. [illegible] శక్తివుక్కుపదపక్కునసౌమ్యహాళిని
[illegible] నెంతయువిన్నఁదనంబు నొందునన్
[illegible] నిముద్దొసంగి; పెం
[illegible] తయంతయువర్వఁగఁబోకు నేస్తుఁడా! 151

క. [illegible] మిత్ర, దాసు పేరజాబువ్రాసియనుపు"
[illegible] వేస్క, కాని నెట్టు లెట్టొకలికిమి [illegible] 152

క. [illegible] పుట్టము. వడువునమదితడఁబడంగఁబరిదొరబిడ్డం
[illegible] లేకవలవంత మెయిన్. 153

క. [illegible] మగఁడుచనినమిగుల నొగిలిమగువ
[illegible], సొమ్మసిల్లితోడికొమ్మలెల్ల. 154

తే. [illegible] " చెలి కాంత! యక్కటా! పోతెనేఁడునాడుపొందుఁబాసి?
[illegible] పగిదినుండు" ననుచుఁ బొగిలి పొగిలి. 155

సీ. [illegible] నికనుల్ కటికచీఁకటులుగ్రమ్మఁ
[illegible] డెందముపకాపకలుగాఁగ
[illegible] బాటలను రాచిలుకపాపఁగఁజెవుల్ చెవుడుపడఁగ
[illegible] మంచిపను లెంచిగుండెజల్లనికలంగ
[illegible] గెలవలించు, వినువిఙిగివిూఁదఁబడ్డట్టువిన్నఁబోవు
[illegible] వుమగువమదితూలిమిక్కుటంబగువిరాలి. 156

క. [illegible]; మే, [illegible]; బరవసము; తేజా; [illegible] నంబున్; 157
[illegible], [illegible] వళమంగన్.

క. [illegible] మూరుచు [illegible] నెలతా
[illegible] లనుకడలిన్. 158

వ. [illegible] ముక్కంటికంటిమంటను మంటఁగలియనినాఁటి తుంటవిలు
[illegible] తనమక్కువకాని చక్కఁదనంబను
[illegible] మందలించుకొనంజాలక జేలయై లోఁగి
[illegible] విన్నుమన్నుగనరాని వెరవేఁకిసోఁకి కటికటి
[illegible] కటికచీఁకటిందవిలి; కన్నుగన్నుగన
[illegible]; [illegible]; [illegible]; [illegible]; [illegible]

దిగడి; గమ్మనివలచు చొక్కపుమ్మగుకమ్మతావులు వెదజల్లు తమ్మికేసరపుఁబొడిమిన్నిగోడి గఘాడు నిడువాలుకనుంగవంగాఱు బుడిబుడిక్రొవ్వేఁడి కన్నీరు సుద్దంపుఁజెక్కుటద్దంబులఁ జాలువాఱఁ; బున్నమనాఁటి వెన్నెల తేనివిన్నంబుచ్చుతిన్నని నెమ్మొగమ్ముదమ్మి వెలవెలవాఱఁ; జిందంబులకందంబును బొందుపఱుచు చిన్నారికుత్తుకం గ్రాలుముత్తైపుసరాలు వెరవేఁకికాఁకలంజిటిలి పొడిపొడియైపుడమింగూర; వెలలేనిరతనాల దాపిన మెఱుంగుహొరంగుబంగారు సింగారంపుఁ దొడవులు విటతాటంబుగామాఱ; వేలుపుఱాఁతాజ గాజిగులంచెగడుసొగసుక్రొవ్విదసవలి నెత్తావులు గ్రుమ్మరించు క్రొత్తవిరిదండలు మెండుగజాఱ; విదియచందురునందంబును గ్రిందుపఱుచు పొన్నతీనెన్నొసటం బొంకంబుగనిడిన జింకపొక్కిలిచుక్క మిక్కుటంబగు చెమరునఁ బదనెక్కి నెమ్మొగమ్మునఁ గ్రమ్మిపాఱఁ; బగడంబులతో జగడంబులాడు బిగివీఱుచిగురుమోవి బెట్టిదంబగునిట్టూర్పుక్రొవ్వేఁడికాఁకలకుంగుసుగంది తెల్లువిరితెఱంగున వెల్లఁబాఱ; నెవచెదరిబెదరిబెవరి చూచుచుఁ; గళవళించుచు; గడగడవణఁకుచు; వసురుసురనుచుఁ "గటకటా! తుంటవిలుదొరా! నీకంటికింబేలగింజయ్యుం బెద్దదియయ్యెనే? చేటుపాటెఱుంగక నాబోటిబోటులమాటిమాటికింబలుఁపాటులు వెట్టి యేమికట్టుకొనియెదవు? కన్నియలసురుసురన్న నక్కొలకిట్టిదసుపక మదిమదిఁ బొదుసుమీ. నీవునునాఁడుతోడునం బుట్టినవాఁడవే కొంచెము నీక్రించుఁదనంబు నడంచి మంచితెరువుపట్టి మాయట్టివాలుగంటులపైఁ గంటువిడిచి కనికరంబును బూనవే"యనిపలుకుచు; లేచితలయూఁచి; నఱునలఁకులు నెఱికించి; తేఁకువఁద్రోచి; గాటంపుఁదమిఁదవనీటుకాని నీటులుమాటలుపాటలుకూటములు సయ్యాటలు తెలివితేటలు మాటిమాటికిడెందంబునందలపోసికుందుచుఁ; జెఱకర్జమ్ములురోసి; సిరికొమరుండు విరివిగంగురియించు విరిచిలుకుగము లోడతెల్లంగాడినందాలిమిమాలి; యంచదూదియనించిన నునుబానుపున నొయ్యనవ్రాలి; వలపువెట్టింబడుటంజేసి తెలివితూలి; యంతవదనసంగడికాఁడెట్టయెదుటనిలిచినట్టు పొడకట్టినం బట్టరాని కట్టాసంగట్టువడి నట్టువిడిచితుట్టతుదకుఁ "గట్టా! నాపెట్టుచెట్టా! నారతనాలకొట్టా! నాపున్నెములతిట్టా! రాసింగపుఁదలకట్టా! కట్టిఁడిమెఱంబులు కొట్టుమిట్టాడు నట్టడవులనెట్టిజెట్టిదపుటిక్కట్టుల కునికిపట్టయితివోగదా. నిన్నువీడినదిమొదలుక్రొన్ననవిలుకాఁడుకన్నులనెఱ్ఱఁజేయుచుఁ గఱుకువిరిములుకులంజిమ్మి నెమ్మేని సొమ్మసిల్లం జేయుచున్నవాఁడు. వారువపుటగ్గితోడఁబుట్టిన సిరితోఁబుట్టువు చిట్టుగనుడుకు వెన్నెలలుగాయ; జముకడంబోడమి చెడుగువిసదారుల కోరెంబుగా నోరందూటియు నఱుగక గోరంపువిసంబును వెసలం గ్రక్కుచు వెలువడిన కి రువలి

కుఱ్ఱందు గడితెంపు వేఁడిగాడ్పుల మేదీవియ బడలఁజేయ; విరిగుత్తుల తేనియ లాపోశ నంబ్రావి మత్తుఁగొని తుమ్మెదదిమ్ము ఝుమ్మఝుమ్మని రొద సేయఁ; గమ్మని క్రొమ్మావిచివు రుల మేసంబు లాసంగాసంబు గాఁగొని గండుంగోయిలపిండు గుండెలు జల్లుమనఁ జెవులుచిల్లులువడఁగూయ; నొక్కనిముసమైన నసువులు నిలుపఁజాలకున్నదాన గ్రక్కునవచ్చి మక్కువమీఱఁ గౌఁగిటం జేర్చి ప్రక్కటవీడియంబిడి చెక్కులుము ద్దాడి చక్కనికేల్దమ్మి నొక్కసారి నెమ్మెనినిమిరి వెన్నెలలకున్నదమ్ములువోని చి న్నినవ్వుల నెలయఁజేసి నా డెందంపు వెన్నెలపులుంగునకుఁ దనివితీఱ నా మెతలొ సఁగి; పంచదారపలుకులంజిలుకు తీయని పలుకుల నొకపరిం బలికి నా వీనులకు విం దుగావించి యీవలకాఁకలఁ బోకార్చి సాఁకవే" యని కేల్మోడ్చి మ్రొక్కుచు! బయలు కౌఁగిలించుచుఁ; బలుకరించుచుఁ; గన్నీరునించుచుఁ; గలువరించుచునుండి కొంత వడికిఁ దెలివి తెచ్చుకొని తలిరులకోకిసురతాణి గరువంపుఁగఱదులు మెచ్చుచుఁ; ద నలోఁదా నొచ్చుకొనుచు నిట్లు తలపోయందొడంగె.

సీ. "కలుగునా? యొకసారి కనులపండువుగాఁగ నగకాని ముద్దు నెమ్మొగముఁ గనఁగ
నబ్బునా? యొకసారి యలరుగుత్తులు గ్రుచ్చి చెలువుని మేనఁ గైసేయ నాకు
దొరకునా? యొకట ముద్దులుమూటగట్టెడు చెలికాని జిలిబిలిపలుకు వినఁగఁ
జిక్కునా? యొకతూరి మక్కువదీఱంగ మగనిఁ గౌఁగిటఁ జేర్చి మనెడు నొషమి
యొదవునా? యెన్నఁడైన నాయుల్లమతని, యుల్లమునఁ జేర్చి సంతోసముట్టిపడఁగఁ
గందువల నాడికొనునట్టికలిమి! యకట! యేటియీవలిగిలిగింత లెంచిచూడ. 160

ఉ. చేరలఁ గొల్వఁగాఁదగిన చిన్నికనుంగవ; తుంటవిల్తుసిం
గారపుఁగొల్వుకూటమునఁ గ్రాలెడు సింగపుగద్దెయొమ్ము; బం
గారుమెఱుంగులీను మెయి; కల్వలరాయనిఁ గేరుమోము నో
య్యారము; నామదిం దవిలియచ్చున నొత్తినయట్టులొప్పెడున్. 161

సీ. కలువసంగడికాని చెలువుమీఱెడువాని మోమునఁ గదియించు మోము మోము
పగడాలడాలు పైఁబగఁబూనఁ దగువాని మోవి నిముద్దాడు మోవి మోవి
కెంపమ్మిచందమ్ముఁ గ్రిందుచేసెడువాని కేలునఁ గీలించు కేలు కేలు
కరఁగినబంగారుకరణి నొప్పెడువాని మేనిఁ గౌఁగిటఁ జేర్చు మేను మేను
మల్లెపూలతావి మాదిదెసలను, నలమికొనినవాని యసముమిగుల
ముద్దుదొలుకఁ బొగడువిద్దియ విద్దియ, వానిఁ గలసి బ్రతుకు బ్రతుకె బ్రతుకు. 162

ఉ. చక్కఁదనంబు మిక్కుటపుజాణతనంబును గల్గి; రూపునన్
జక్కఁదవిల్వ జేరు నెకసక్కములాడెడు వన్నెకాఁడయో

డక్కెనె నాకు నింక నకటా! కోఱనోములు నోమినట్టి నే 163
నెక్కడ! వానిఁ గాంచుట దియెక్కడ? నంతటి కల్మి యబ్బునే, 163

గీ. కన్నులను కల్వపూవుల కలిమి యడఁగె, నెలమి యనియెడు వెన్నెలపులుఁగు డస్సె
నిరులు డెందంపుఁ బసిఁడి యుప్పరిగఁ గ్రమ్మె, నెలను బోలిన నా ముద్దుచెలువుఁ డరుగ. 164

క. తొలి బాముల నే నెవ్వరి, కలయికలం జెఱచినానొ కావున నాకి
ష్టలవడిమెను నీ బలితపు, వలకాఁక యిఁకెట్లు సైపనచ్చు ననయయో! 165

క. సిరముం బాసిన వెంద్రుక, పరుసున! దారంబులేని బంగారపుబొం
గరము వలెఁ; జెట్టువిడిచిన, మఱుతత్తడి పగిది నాదు మనుగడ యయ్యెన్''. 166

వ. అని పలుపగలం బొగులుచు సింగారంపుఁదోఁటకుం జని. 167

సీ. ''ఇదిగదా దొరబిడ్డఁ డింపు మీఱఁగ వీణె మీటి మెప్పించిన మేటిచోటు
ఇదిగదా నన్ను కాఁ డెలమి మై నెలుఁగెత్తి పాటలు పాడిన మేటిచోటు
ఇదిగదా నగకాఁడు మదిగరంగఁగ ముద్దుమాటలనాడిన మేటిచోటు
ఇదిగదా నీటుకాఁ డెనలేని కూర్మి సయ్యాటలనాడిన మేటిచోటు''
అనుచుఁ బొదపొద పరికించు; నటమటించుఁ! గంటఁ బడ్డట్టి చెట్టుల కట్ల నడుగుఁ
దాతగీఁతను వలపోసి తలఁకుఁ జెందు, వలపుదొర దాడికోడి యవ్వన్నెలాఁడి. 168

వ. ఇట్లంతకంతకు హెచ్చు మరుచిచ్చునకుఁ దాళంజాలక వలరాయనిం దలంచి జో
హారు నొనర్చుచు నిట్లనియె. 169

మ. ''సిరిపూఁబోణికిఁ బుట్టి యెల్లజగముల్ చీకాకు గావింపఁజా
ల్విరివిల్లొక్కటి కేలఁ బట్టి కినుకన్ వేసైఁగోవాల్గఁ గ్రొ
వ్విరిబోండ్లం గలయంగఁ గూర్చు దొరవీవే కావె; నాపట్టునన్
మరుఁడా! వేఁడిమి చూపనాయమగునా? మానంగదే మ్రొక్కెదన్. 170

క. నలువ మొదల్గాఁగల వే, ల్పులనందఱ గెలిచినట్టి ప్రోడవు నీక
ట్టలుకకు వాల్గంటులనం, బులు పరకలు; నెనరుచూపి ప్రోవవె మరుఁడా 171

సీ. కనులెఱ్ఱఁజేసెడు గడితంపు వెల్లువపోటు గన్పడకుండ నాటు చిలుక
చెట్టులఁ జిగిరింపఁజేసెడు పడవాలు విన్నంటి నడయాడు వింత తేరు
ముక్కలైనను మొల్పు చక్కనియించు విల్ ముట్టకుండఁగ మ్రోగునట్టి నారి
కోదుక కెప్పుడు పండ్లు గొఱుకు పుల్గుహుమాయి నీటజాడలు దీయ నేర్చు పడగ
గలిగి పాలయల్కనలిగిన చెలులమగల, నొక్కటిగఁ గూర్పఁజాలిన యొప్పిదంబు
నీకె కాక మఱెవరికి నేల్లఁగలదు, వలపులకు ఱేఁడ! కమ్మవిల్దలదు నీఁడ!'' 172

వ. అని మంచినుడుల నించువిలుతు మందలించియుఁ గొంచియమైన వలకాఁక
మిక్కిఁ గలఁతనొందుచు మఱియు నిట్లనియె. 173

గీ. తుంటవిలుకాఁడ! ముక్కంటికంటిమంటఁ, గాలియును ముట్టఁ గనలేక గాలివగుచుఁ
గంటఁబడకుండ నేచుచునుంటివకట! తొయ్యలులు మున్ను సలిపిన దోసమునను 174

ఆ. కానఁబుట్టి గానఁ గాల్చు కార్చిచ్చుకై, వఱిఁ జెదంపఁ బోడమి యెడఁ గాల్చు
చుంటివిది యెకారి దెత్తుంటరీ! తడిప్రాతఁ, గుతిక మెల్లమెల్లఁ గోయుటనఁగ. 175

గీ. కడలివార్వపుఁగిత్తికై పడినవలిమ, లల్లుకినుక నుసగ్గి నీయందయవరు
పట్టుకాదేని బుగ్గియైనట్టి నీవు, వేఁడియగు కట్టుముముబోఁటి వెలఁదుకలకు. 176

క. బలుకనికరపుఁగనులై, వెలసిన వెన్నెలకుఁ గలిమి వెలఁదుక కెటులం
గలిగితివి వేల్పుటోరెము, గలిగిన పాల్కడలి విసము గలిగిన పగిదిన్. 177

వ. అనిపలికి దిక్కుల తెరువు పరమిక్కుటపు టుడుకు వెన్నెలలు గాయు చుక్కలదొరం
గాంచి యా చక్కెరబొమ్మ యిట్లనియె. 178

సీ. "పాలమున్నీటికిఁ బట్టవి; కలిమిపూఁబోఁడికిఁ గూర్చు సైదోడవల్ల
కవ్వడిసంగాతకానికి మఱఁది విసట్టూరత్తడి జోడునకును నగవు
దక్కనికన్నులతమిదీర్పు విందవు వేలుపులకు విందువెట్టుదొరవు
మీనుటెక్కెంపుసామికి మేనమామవు; జగముచుట్టమునకు సంగడీఁడ
విట్టినీ వక్కటక్కటా! యించుకైన, మంచియనునది లేక క్రొమ్మించుబోండ్ల
సారెసారెకుఁ బలువలచందమునను, గొందలము వెట్టుటందమా? చందమామ! 179

క. చెలియలి గీమునఁ దనరిన, కలిమి నెకడ తేర్చినావు కటకట! పెఱలా
చెలులని నీకు నెనరెదఁ, గలుగు నెనిను గాముఁ ద్రింగ కలువల ఱేఁడా! 180

గీ. కందు పేరింటిచేదు నీకడుపు నిండి, వెన్నెలలు చిమ్ముచుందువు వెలికి నీవు
కుత్తికవిసంబు మున్నాల్కకొనను గండ, చక్కెరయుఁ గాదెక ఱటికిఁ జందురుండ!

సీ. కడలిహులుమాయి యింగలపు వేండ్రమునకు నెత్తురుపాత్తయి నెగడినావు
ముజ్జగంబులు నుక్కు మొగి నీఱుగావించు విసముతోడను గూడ వెలసినావు
తిగకొట్టికలనాడు మొగపుఁదామరమున్న నిప్పుక నొప్పింతల నొప్పినావు
వెండిగుబ్బలిసామి బండిగల్లుగ నుండి చిలువయాతుప్పల వేఁడిచెందినావు
తొలుత నుండియుఁ బలువల చెలిమిఁ బెంపుఁ, గనిన నీ కెక్కడిది మంచితనము; చెలుల
నెనరుదిగనాడి యూడుదు వెన్నెలఁ బఱపి, సిలుగులను బెట్టుచుండెదు కలువఱేఁడ!

సీ. తమిఁబట్టి విడిచిన తలగా మెఱుంగు నీ బొందిపసంబా? వేల్పులకుబువ్వ?
వాఁడిన తమ్మిపూఁబోఁడి మొఱుంగు నీచాయ గాటపుఁ జిచ్చో? చల్లనిదియె?

జలకమైపాటుజూచిలిచా లెఱుంగనీకై వాఁడియో? యోక్కి నలినీకనము?
కవవీడిసందుజక్కవపుల్గు లెఱుఁగునీకజ్జంబుదరుసా? సుగంధులకా?
కలికిగోల్పడ్డనీయొజ్జగా రెఱుంగు, నీవుతులువవా? సుగుడివో? నక్కానమ;
గటకటా! నీదుగుట్టెఱుంగనికతమున, నెవ్వరునునిన్ను బూఁచిగానెంచరైరి " 183

గీ. అను చుఁగలువలదొరనాడియలరుబోఁడి, వేంద్రపమునుజూపిమాటికిఁబిలుచున్న
కమ్మతెమ్మెరఁబోడగనిగడితముగను, దిట్టఁదోడఁగానుమదినల్కపట్టలేక. 184

గీ. " నిన్ను విసదార్లు(మింగఁగ నిలువలేక, పాటిపిసదార్ల పేరనఁబరగుచున్న
నీయతాల్పులఁ జటిమెదనీవుసొక్క, బల్లిదుండవె యౌకవునలినిసుంగ! 185

గీ. వలపుగుబ్బలిచిగురాకు వరానాయినుండి, వెడలిపెతరులయొకిమిానివీట మెలఁగి
నట్టితులువవుచెలుల పైనలుకచూప, వెనుకదీయుదువేనీవు పీన మైన ". 186

వ. అనిగాలిందూలనాడి చిలుకలుకోయిలలు మొదలగుపలువు పులుఁగులఁ జిలుఁచియిట్లని యె. 187

క. ఇలి నేను బెంపఁజేకిగితి, నలఁచుట నాయంబె నన్నె; యక్కట! యోరా
చిలుకా! చదివించినయొ, జ్జలకేనంకలను బెట్టువందమునసీ. 188

సీ. అరయ నామని తోఁడు నెయ్యమున నీకు, సిరులాసంగు(క్రొమ్మావిచిగురులాగని
మెక్కుటసఁగాని నుము: బోటి మెలఁతుక లకు, సిలుగులిడుటకుఁగాదు కోయిలపులుంగ!

క. తాటోటుమరునితోఁనలి, బోటులనలయింపఁదగుసఁబూనుట మేలా?
యేటికి మొఱ సెమసిగ్గటె, మాటికి బూఁదేనె(దావిమత్తిలితేఁటీ! " 190

సీ. అనుచుఁదెగడుచునున్న యయ్యవనునందు, మంజుభాషిణిచనుదెంచిమగువకెన్నె
చలువకర్జమ్ము లొనరించి చాలఁగూర్మి, గలుగుదాని తెఱంగునఁబలికె నిట్లు. 191

సీ. " తలఁపునందమూర్తి మెలఁగునువలతోఁడు, చదలునందలియనుచందమామ
కంటఁబడఁడు చలువగాలిదేవరొకప్పు, డెట్టుమీరివలనఁ జెగ్గుపుట్టు. 192

. నీదుకంటఁబడిననిలుచు నేసిపట్టి, పవగలోతు నీటఁబడును గాక
నీమపలుకువినినిలుచు నేరాచిల్క, తోఁకత్రెంచుకొనుచుఁదోలఁగుఁగాక ". 193

. అనిపలు తెఱంగుల నెచ్చరించుచునయ్యింతినంతిపురికిఁదోడుకొని చనియెనంత. 194

. తిగవేసములసామి తేరి(మోలనుగెల్వడాకోల్పుమగటాలదవిణాయనఁగఁ
జీఁకటిరేయను చెట్టుచిగురులు మొక్కజేజేహత్తియెత్తినచేయియనఁగఁ
గలువలసూడు తేర్గడపెడుదొరతలనడరుము త్రెంపుబొమ్మిడికమనఁగఁ
జక్కవకవమిాఁదఁజక్కెరవిలుకాఁడు చిలికిన(క్రొంబూవు పిలుకనఁగఁ

తేనియలు ద్రావి తుమ్మెదదిమ్ము సొక్క, విరివిజిగులనుదనరుదివ్వియలు సుక్క

మింట వెన్నెలవెలఁది సెమ్మెను చిక్క, వెలిగఁదొలికడమలమీఁద వేఁగుచుక్క

ఉ. పాయపుటాల్మగల్ వెఱుసపాటున నొండొరుఁ గౌఁగిలించియూ

హాయిదె తెల్లవాఱెనని హోళినిఁ జూడఁగ జాఁగిరెంతయున్ ;

దీయని వింటిదంటదొనదించెను మాపులఁ ; నంతఁగొక్కురో

కోయని కోళివాల్పులుఁగుకూటువగూసె ; సురింగఁజీఁకటుల్.

చ. తనగడితంపుబాజులను త్రాళులఁజీఁకటిసంభ్రమందుము

న్నినమెయిదారికూటువను నెమ్మిమెయిన్ప్రయికెత్తవచ్చినా

గనుబొడిచెన్ బోటుక్కననుగల్వలనూడ్చొగిఁదూర్పుగట్టుమీఁ

దనువొలిచక్కియ న్వెలఁదితాల్చినకుంకుమచుక్కయో యనన్.

చ. చిలువలపేరుకత్తికను ; జేతులముమ్మొనవాలుఁబున్కయున్ :

నెలయును వేల్పుజాలుఁదల ; నెన్నొసటంబలుకిత్తికన్నుఁ ; బు

వ్విలుదొరబూదినై : మొలనువింగడపుంబెనుదువ్వితోలునున్

వెలయఁగ ముజ్జగంబులను బేర్మినిసాఁకెడు మేటిదయ్యమా ;

సుగంధివృత్తము.

వేఁడి వేల్పుముద్దుబిడ్డ వెక్కసంపుటల్కమై

వాఁడిచూపు సైఁపలేక బాసవాల్ నిసుంగునిన్

వేఁడగోడుచూడలేక వేడబంబుమీఱజ

క్కాఁడిచాల మేలుగూర్చి కాచినట్టి వేలుపా !

మాలినీవృత్తము.

కొలజనపఁ జుప్రోడా ! కొరడవీడేలు ఱేఁడా !

చిలువనగలవాఁడా ! సేగిసంద్రంపుటోడా !

బలుగొనములతిట్టా ! వాసిగన్నట్టిదిట్టా !

కలుములొసఁగు వేల్పా ! గట్టురావింటితాల్పా !

గద్యము. ఇది శ్రీమదాపస్తంబసూత్ర కౌశికసగోత్రపవిత్ర జయంతికుల కలశార్ణవ కైరవమిత్త్ర భావనారాయణపౌత్త్ర రామనార్యపుత్త్ర వేంకమాంబాగర్భ శుక్తాఫల శ్రీమదాకుండి వ్యాసమూర్తి దేశికపదసేవాపరాయణ భావనారాయణ [illegible] తంబయిన కళావతీపరిణయంబను [illegible] ప్రబంధంబునందు ద్వితీయాశ్వాసము

శ్రీభీవ [illegible] మస్తు.